ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	579 (280.1200)	17,972	17,972
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.80 (4.41)	755.43	137.58
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.882 (44.0354)	2,000	3,400

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.250



దేవరకొండంత సమస్యలు!

- సీఎం సారు దృష్టిసారిస్తేనే పరిష్కారం
- పెండింగ్‌లో పలు ప్రాజెక్టులు
- మరమ్మతులకు నోచుకోని ఖిల్లా
- ఆర్టీవో కార్యాలయం కోసం ఎదురుచూపు

జిల్లాలోనే వెనుకబడిన గిరిజన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గంలో పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పలు సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రానికి రాజముద్రను అందించిన ఖిల్లా.. అభివృద్ధి కోసం ఎదురుచూస్తోంది. ఈ ప్రాంత ప్రజలు ఏళ్లుగా కోరుతున్న ఆర్టీవో కార్యాలయం ఏర్పాటుచేయాల్సి ఉంది. ఈ నెల 6న సీఎం రేవంత్‌రెడ్డి దేవరకొండకు రానున్నందున నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని ఈ ప్రాంత ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి,దేవరకొండ)

దేవరకొండ నియోజకవర్గంలో 2021లో ప్రారంభమైన ఏఎమ్మార్పీ ప్రాజెక్టు 20 ఏళ్లకుపైగా మరమ్మతులకు నోచుకోలేదు. ప్రధాన కాల్వ 133కిలోమీటర్లమేర కోతకు గురైంది. ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో నీరు వృథా అవుతోంది. జిల్లాలో 2.20లక్షల ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్ జంటనగరాలతోపాటు 516 గ్రామాలకు ఏఎమ్మార్పీ ద్వారా తాగునీరు అందుతోంది. ప్రధాన కాల్వ, హైలెవల్ కాల్వల మరమ్మతులకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి రూ.442కోట్లను మంజూరు చేశారు. ఈ పనులు త్వరగా పూర్తిచేసి నీటి వృథాను అరికట్టాలని రైతులు కోరుతున్నారు. 2005లో శ్రీశైలం సొరంగమార్గానికి అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మొత్తం 44.33కిలోమీటర్లు సొరంగం తవ్వాల్సి ఉండగా, 34.37 కి.మీ ఇరువైపులా పూర్తయింది. మరో 9.559కి.మీ సొరంగం తవ్వాల్సి ఉంది. 2005లో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,925కోట్లు కాగా, అది ప్రస్తుతం రూ.4,818 కోట్లకు పెరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్‌లు ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి శ్రీశైలం సొరంగమార్గాన్ని పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానంతో డ్రిల్లింగ్ పద్ధతిలో తవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయిస్తే 9.555కి.మీ తవ్వకం పూర్తయి జిల్లాకు సాగునీరు అందనుంది..

- మిగతా 8వ పేజీలో...

సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి




దేవరకొండలో సీఎం బహిరంగ సభకు పూర్తయిన ఏర్పాట్లు

దేవరకొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవరకొండలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మునిసిపాలిటీలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, పార్కు, జూనియర్ కళాశాల గ్రౌండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఎంబీ చర్చి రోడ్డులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొననున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రి పాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో రమణారెడ్డి పరిశీలించారు. ఇదిలా ఉండగా, సీఎం బందోబస్తుకు ఇద్దరు అదనపు ఎస్పీలు, 10మంది డీ ఎస్పీలు, 36 మంది సీఐలు, 115మంది ఎస్‌ఐలు, మొత్తం 1,250 మందితో పటిష్ట భద్రత...

- మిగతా 8వ పేజీలో...

మూడో విడత నామినేషన్లు పూర్తి

- ఉపసంహరణకు 9వ తేదీ వరకు గడువు
- నేడు తేలనున్న రెండో విడత అభ్యర్థుల లెక్క



నల్లగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మూడో విడతకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. దేవరకొండ డివిజన్‌లోని తొమ్మిది మండలాల్లోని 269 గ్రామపంచాయతీలు, 2,206 వార్డు స్థానాలకు అధికారులు నామినేషన్లు స్వీకరించారు. శనివారం నామినేషన్లను పరిశీలన ఉండనుంది. అదే రోజు చెల్లని నామినేషన్లను అధికారులు ప్రకటిస్తారు. 7న అభ్యంతరాలను స్వీకరించి, 8వ తేదీన అభ్యంతరాలను పరిష్కరిస్తారు. 9వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉండగా, అదే రోజు అభ్యర్థులను ప్రకటించి గుర్తులను కేటాయిస్తారు. 17వ తేదీ న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదేరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి విజేతను ప్రకటించడంతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు.

దేవరకొండ డివిజన్‌లోని చందంపేట మండలంలో 30 గ్రామపంచాయతీలు, 250 వార్డులు, చింతపల్లి మండలంలో 36పంచాయతీలు, 294 వార్డులు, దేవరకొండ మండలంలో 41 పంచాయతీలు, 316 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతోపాటు గుడిపల్లిలో 12 పంచాయతీలు, 104 వార్డులు, డిండి మండలంలో 39 పంచాయతీలు, 326 వార్డులు, గుర్రంపోడు మండలంలో 38 పంచాయతీలు, 314 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా కొండమల్లేపల్లి మండలంలో 27 పంచాయతీలు, 216 వార్డులు, నేరేడుగొమ్ము మండలంలో 21 పంచాయతీలు, 170 వార్డులు, పెద్ద అడిశర్లపల్లిలో 25 పంచాయతీలు, 216 వార్డులకు ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అధికారులు ఏకగ్రీవ పంచాయతీలను ప్రకటించి మిగతా సర్పంచ్ స్థానాలు, వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

నేడు తేలనున్న రెండో విడత అభ్యర్థులు

జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 6వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు ఉంది. దీంతో ఏకగ్రీవ పంచాయతీలు ఎన్ని ఉన్నాయి? ఎంత మంది అభ్యర్థులు బరిలో నిలుస్తారనే లెక్క తేలనుంది. 6న సాయంత్రం అభ్యర్థులను ప్రకటించి అధికారులు గుర్తులను కేటాయించనున్నారు. రెండో విడత పోలింగ్ ఈనెల 14న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించి, మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతను ప్రకటిస్తారు. అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. రెండో విడతలో మిర్యాలగూడ డివిజన్‌లోని 10 మండలాల్లోని 282 గ్రామపంచాయతీలు, 2,418 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

తిప్పర్తిని అభివృద్ధి చేస్తా

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



తిప్పర్తిలో ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తిప్పర్తి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తిప్పర్తి మండలాన్ని అత్యధికంగా అభివృద్ధి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నగడ్డలగూడెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి భర్త వెంకట్‌రామ్‌రెడ్డి అనారోగ్యంతో ఉండడంతో ఆయన్ను పరామర్శించి, అనంతరం రాజుపేటలో అభ్యర్థిని వాడాల సువర్ణ ప్రసాద్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. రాజుపేటకు విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు రాజుపేట, గంగన్నపాలెం, చిన్నాయిగూడెం గ్రామాలకు డబుల్ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తిప్పర్తి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మండలానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. తిప్పర్తి ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు రూ.50లక్షలు మంజూరు చేస్తానన్నారు. మండలంలో గతంలో తాను చేసిన అభివృద్ధి తప్ప ఏమీ లేదన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్ధం సుధీర్, రజిత, పాశం నరేష్‌రెడ్డి, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, జాకటి మోష, ప్రశాంత్, కిన్నెర అంజి, వాడాల జానయ్య, బత్తిని మట్టయ్య, ఎండి.బాబర్, దాసరి జానయ్య, తండు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



విరాళం అందజేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణకు ప్రాణాలర్పిస్తున్న త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈనెల 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ వద్ద త్రివిధ దళాలకు విరాళాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రివిధ దళాలు దేశాన్ని సంరక్షిస్తున్నందునే మనమంతా ప్రశాంతంగా బతకగలుగుతున్నామన్నారు. అలాంటి సైనికులకు సహకారం అందించడంలో ప్రతీ ఒక్కరు బాసటగా నిలవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి టి.వనజ, ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కే.భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణరాజు, శ్రీనయ్య, రాములు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థికి ఉపకార వేతనం అందేలా చూడాలి

ప్రతీపేద విద్యార్థికి ఉపకార వేతనం అందేలా అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయడంలో ఎంఈవోలు అంకితభావంతో పనిచేయాలని,30శాతంమేర వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. కులం ధ్రువీకరణ పత్రాల జారీలో తహసీల్దార్లు జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. బ్యాంక్ అధికారులు విద్యార్థులకు బ్యాంక్‌ఖాతా ప్రారంభించే విషయంలో పూర్తి సహకారం అందించాలన్నారు. స్కాలర్‌షిప్‌లు గ్రీన్‌ఛానల్ ద్వారా అందించేలా చూడాలని ఎల్‌డీఎం శ్రామిక్‌ను ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఈవో భిక్షపతి, గిరిజన సంక్షేమాధికారి చత్రునాయక్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ శశికళపాల్గొన్నారు.

క్రీడలతో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుంది

క్రీడల వ్యక్తిత్వ వికాసంతో పాటు, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయంలో 15వ వార్షికోత్సవ స్పోర్ట్స్ మీట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే సమగ్ర వికాసం సాధ్యమవుతుందన్నారు. ఓటమి, విజయాలను సమానంగా స్వీకరించే సంస్కారాన్ని క్రీడలు నేర్పుతాయన్నారు. కేంద్రీయ విద్యాలయంలో చదువుకోవడం చాలా అదృష్టమని, బాగా చదివి అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలని కోరారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, పీఈటీ ఉత్కర్ష, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలి

జిల్లా ఎన్నికల పరిశీలకురాలు లక్ష్మి



చింతపల్లిలో అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకురాలు లక్ష్మి

చింతపల్లి,కొండమల్లేపల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి):గ్రామపంచాయతీ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల పరిశీలకురాలు కొర్రా లక్ష్మి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని, కొండమల్లేపల్లి మండలం కేశ్యతండాలోని నామినేషన్ల కేంద్రాలను ఆమె తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వచ్చిన నామినేషన్లను ఎప్పటికప్పుడు స్కాన్‌చేసి రిజిస్టర్‌లో నమోదు చేయాలని, వాటి పూర్తి వివరాలను సకాలంలో డీపీవో కార్యాలయానికి పంపించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.ఆమెవెంట ఎంపీడీవోలు సుజాత,స్వర్ణలత,తహసీల్దార్లుజయలక్ష్మి, నరేందర్, డిప్యూటి తహసీల్దార్ హర్షద్, ఎస్ఐ అజ్మీరా, ఆర్ఐ సునీత ఉన్నారు.

కృత్రిమ మేధస్సుతో పలు విప్లవాలు

అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రకాష్‌సాయి వాసన్

నల్లగొండ రూరల్, డిసెబరు 5 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధస్సుతో రానున్న రోజుల్లో పలు విప్లవాలు వస్తాయని చెన్నైకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రకాష్‌సాయి వాసన్ అన్నారు. శుక్రవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో భౌతికశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) శక్తి, ఆవిష్కరణల భవిష్యత్ తరాల విప్లవాలు అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) సాంకేతికతలు కేవలం పరిశోధనాంశాలుగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు కొత్త అవకాశాల తలుపులు తెరుస్తున్నాయన్నారు. ఈ అత్యాధునిక సాంకేతికతల పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడం ద్వారా, విద్య, వైద్యం, పరిశ్రమలు, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో అపూర్వమైన, సుస్థిరమైన పురోగతిని సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, సదస్సు కన్వీనర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కోకన్వీనర్ ఎస్పీ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్స్ రవికుమార్, అంతటి శ్రీనివాస్, అధ్యాపకులు మునిస్వామి, నాగరాజు, వెంకట్‌రెడ్డి, అనిల్‌కుమార్, కిరణ్, నగేష్, రమ, సంధ్యారాణి, తులసి, పుష్పరాణి, పద్మావతి, శశికళ, గోపి, మధుకర్, కనకయ్య, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

కనగల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కనగల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎన్నికలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు, నాయకులు ఎన్నికల నియమావళికి లోబడి వ్యవహరించాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డబ్బు, మద్యం పంపకాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఓటర్లకు మద్యం పంపిణీ చేయడం ఎన్నికల నియమావళికి విరుద్ధమన్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లఘించే వారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమావేశంలో చండూర్ సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ రాజీవ్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారు

- సభను అడ్డుకుంటాం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

దేవరకొండ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలోని ఎస్ఎల్‌బీసీ, డిండి, పెండ్లిపాకల ప్రాజెక్టులను పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకొని దేవరకొండకు వస్తున్నారని, సభను అడ్డుకుంటామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండలో జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 3.61లక్షల ఎకరాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకాన్ని ఎప్పుడు పూర్తిచేస్తారని ప్రశ్నించారు. నక్కలగండి భూనిర్వాసితులకు పరిహారం అందజేసి ఆదుకోవాలని, పెండ్లిపాకల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను ప్రారంభించే ఆలోచన ఉందా? లేదా? అని ప్రశ్నించారు. మిషన్‌భగీరథ పైప్‌లైన్‌లు ధ్వంసమై చందంపేట, డిండి మండల ప్రజలకు నెలలతరబడి నీరు అందడం లేదని, సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గుట్టలపై ఉన్న గ్రామాలకు నీరు అందించే లక్ష్యంతో ప్రారంభించిన ఎత్తిపోతల పనులను పూర్తిచేయాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్, నక్క వెంకటేష్ యాదవ్, గుండాల అంజయ్య యాదవ్, వినోద్, రవి, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరచారి మరణానికి ప్రభుత్వానిదే బాధ్యత

బీసీ జేఏసీ ప్రతినిధి పి.సైదులు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీసీ నాయకులు

నల్లగొండ రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సాయి ఈశ్వరచారి మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీసీ జేఏసీ ప్రతినిధి పందుల సైదులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 రిజర్వేషన్ల హామీ ఇచ్చి కాంగ్రెస్ ఘరానా మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ పూర్తిచేయకుండా అడ్డుపడుతున్నందుకు, కాంగ్రెస్ హామీ ఇచ్చి మోసం చేసినందుకే సాయి ఈశ్వరచారి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. శ్రీకాంతాచారి ఆత్మహత్య చేసుకొని తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదాడని, నేడు ఈశ్వరచారి ఆత్మహత్య బీసీ వర్గాల్లో ఒక విషాదాన్ని మిగిల్చాడన్నారు. ఆత్మహత్యల ద్వారా లక్ష్యాన్ని చేరుకోలేవని, సామాజిక ఉద్యమ నాయకుల్లో తెగువ రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్రం, రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్న బీసీలు రాజీనామా చేసి బీసీ ప్రజల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గజ్జి అజయ్‌కుమార్‌యాదవ్, బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ కర్నాటి పుట్టా వెంకన్న, చిలక రాజు సతీష్, చిలుకరాజు చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రవికుమార్

నాగార్జునసాగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు సాగర్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 6, 7 తేదీల్లో సికింద్రాబాద్ వెస్లీ జూనియర్ కళాశాలలో నిర్వహించే అండర్-19 రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన వారిలో ఇంటర్‌కు చెందిన అనిల్, అకిల్, పదో తరగతికి చెందిన బన్నీ, నరేందర్ ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని పీడీ జ్యోతి, అరుణ, పీఈటీ నరసింహ, తదితరులు అభినందించారు.


ఎంవీఎన్ జీవితం అందరికీ ఆదర్శనీయం



ఎంవీఎన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పుల్లారావు, తదితరులు

నల్లగొండ రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సాయుధ పోరాట యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి (ఎంవీఎన్) జీవితం అందరికీ ఆదర్శనీయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు అన్నారు. ఎంవీఎన్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని సత్యావతి ఆస్పత్రిలో ఆయన మనుమడు, ఆర్థోపెడిక్ వైద్యుడు మల్లు అరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 94 ఏళ్ల కంది సూర్యనారాయణకు ఉచితంగా మోకాలు చిప్ప మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఎన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైద్యులు పుల్లారావు, రమేష్, అనితరాణి మాట్లాడారు. సమావేశంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పి.నర్సిరెడ్డి సత్యావతి ఆస్పత్రి ఎండీ డాక్టర్ రాంమనోహర్, వైద్యులు చైతన్య, సంపద, జానకి, సత్యనారాయణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుల బతుకు భారం



శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులతో సమానంగా హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. అయినా వారికి కనీస వేతనాలు అంద డం లేదు. ఉన్న ఉద్యోగాన్ని వదులుకోలేక వేరే పనిచేయలేక సతమతమవుతున్నారు. వారి సం క్షేమానికి గత, ప్రస్తుత ప్రభుత్వాలు పెద్దగా చర్య లు చేపట్టలేదు. దీంతో చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక ఇబ్బందిపడుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట క్రైం)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,200 మంది హోంగార్డులు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 325 మంది, నల్లగొండ జిల్లాలో 550, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 325 మంది విధులు నిర్వహిస్తున్నారు. అందులో కొంతమంది అగ్నిమాపక, సీడబ్లూసీ శాఖల్లో పనిచేస్తున్నారు. మిగతా వారు ఆయా జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నారు. వారికి రోజుకు రూ.1000 చొప్పున ప్రభుత్వం వేతనం అందజేస్తోంది. నెలలో ఒక్కరోజు కూడా వారికి సెలవులు లేవు. పనిచేసిన రోజులకు మాత్రమే వేతనం అందజేశారు. అదేవిధంగా రోజుకు 12గంటల పాటు విధులు నిర్వర్తిస్తున్నా వారికి చాలిచాలనీ వేతనాలు ఇస్తుండటంతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు.

అమలుకు నోచుకోని నివేదిక

హోంగార్డుల సంక్షేమం కోసం 2009లో ఐపీఎస్‌ అధికారి కౌముది ఆధ్వర్యంలో అప్పటి హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో హోంగార్డుల సంక్షేమానికి ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల గురించి అధ్యయనం చేసి నివేదికను అందించింది. హోంగార్డులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రతతో పాటు సంక్షేమ పథకాలు అమలువుతున్నట్లు నివేదిక అందించారు. ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల్లో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో మూడేళ్ల పాటు హోంగార్డులుగా పనిచేసిన వారిని పర్మినెంట్‌ చేసినట్లు నివేదిక అందజేశారు. దాంతో పాటు హోంగార్డుల కోసం చేపట్టాల్సిన అంశాలపై సూచించారు. అయినప్పటికీ అప్పటి నుంచి నివేదికలోని ఏ అంశాలు అమల్లోకి రాలేదు. ప్రభుత్వాలు మారినా అమలుకు నోచుకోవడంలేదు. అదేవిధంగా ఏళ్ల తరబడి పనిచేస్తున్న హోంగార్డులకు కనీసం వేతనాలు పెంచడం కానీ, వారిని రెగ్యులర్‌ చేయడం గానీ చేయడంలేదు.

ఇబ్బందుల్లో హోంగార్డులు

ఉమ్మడి జిల్లాలో పనిచేసిన హోంగార్డులు కొంతమందిని జిల్లాల ఏర్పాటు సమయంలో ఆర్డర్‌ టూ సర్వ్‌ పేరుతో సూర్యాపేట జిల్లాకు కేటాయించారు. నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన హోంగార్డులను కొన్నాళ్ల పాటు సూర్యాపేట జిల్లాలో విధులు నిర్వహించాలని పంపించారు.

ఏళ్లు గడిచినా వారిని ఇంకా అదే జిల్లా విధుల్లో ఉంచడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలీచాలనీ వేతనంతో వారి సొంత జిల్లాను వదిలి వేరేచోట విధులు నిర్వహించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. సొంత జిల్లాలో పనిచేసేలా చూడాలని కోరుతున్నారు.

- » పని ఎక్కువ.. వేతనం తక్కువ
- » ఏళ్ల తరబడి చేసినా పర్మినెంట్‌ కాని వైనం
- » వర్తించని ఉద్యోగ, ఆరోగ్య భద్రత
- » ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,200 మంది హోంగార్డులు
- » నేడు హోంగార్డుల 63వ ఆవిర్భావ దినోత్సవం

రద్దుకానీ ఆర్డర్లీ వ్యవస్థ

పోలీస్‌శాఖలో ఆర్డర్లీ వ్యవస్థ ఇంకా కొనసాగుతూనే ఉంది. జిల్లాలోని కొందరు పోలీస్‌ అధికారులు వారి ఇంటి వద్ద పనులకు హోంగార్డులను అనధికారికంగా వాడుకుంటున్నారు.ఇంటి,వంట, పిల్లలను స్కూలుకు పంపించడం,కూరగాయలు తేవడంతో పాటు మరికొన్ని పనులు వారితో చేయిస్తున్నట్లు సమాచారం. పనులు చేయకుంటే అధికారులు ఇబ్బందులకు గురిచేస్తారని భయపడుతున్నారు. చేసేది లేక పైఅధికారులు చెప్పిన పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.

ఊరిస్తున్న సీఎం హామీ

హోంగార్డుల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని, రెగ్యులర్‌ చేస్తామని ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు. దీంతో హోంగార్డులు ఎంతో ఉత్సాహంతో సీఎం హామీ ఎప్పుడు అమలవుతుందోనని ఆశగా చూస్తున్నారు. అయితే హోంగార్డుల సంక్షేమం విషయంలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఎదురుకాకుండా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

ఇదీ నేపథ్యం..

1962 డిసెంబరు 6న అప్పటి ప్రధాని నెహ్రూ పాలనలో కొంతమంది కలిసి ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేశారు. వారంతా వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛందంగా పనులు చేసేవారు. కొన్నిరోజుల తర్వాత వారిని హోంగార్డులుగా పిలువసాగారు. అప్పుడు వారికి పనిచేసిన దానికి మాత్రమే ఆ రోజు వరకు కూలీ ఇచ్చేవారు. కాగా కొన్నినెలల తర్వాత వివిధ రాష్ట్రాల్లో సంస్థ సేవలు విస్తరించాయి. దీంతో అప్పట్లోనే హోంగార్డులను పోలీసు సేవలకు ఉపయోగించాలని నిర్ణయించారు.అంతేకాక మూడేళ్ల పాటు పనిచేసిన వారిని పర్మినెంట్‌ చేయాలని మాన్యువల్‌లో పొందుపరిచారు. అది పలు రాష్ట్రాల్లో మాత్రమే అమలులో ఉంది. ఆనాటి నుంచి డిసెంబరు 6న హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలి



హోంగార్డులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలి. ప్రభుత్వం ఇంటి స్థలాలు అందించి నిర్మాణాలకు ఆర్థికంగా సాయం అందించాలి. అదేవిధంగా పోలీస్‌ కానిస్టేబుల్‌ నియామక విషయంలో ప్రస్తుతం ఉన్న ప్రత్యేక కోటా కంటే అదనంగా మరో 10శాతం హోంగార్డులకు కల్పించాలి. వేతనంతో కూడిన వారాంతపు సెలవును అమలుచేయాలి. జిల్లా పరిధిలో హోంగార్డుల సమస్యలను ఉన్నతాధికారులు వెంటనే పరిష్కరిస్తున్నారు.

- లింగానాయక్‌, హోంగార్డు, సూర్యాపేట.

హోంగార్డుల సంక్షేమానికి కృషి



జిల్లాలోని హోంగార్డుల సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తాం. హోంగార్డులకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలి. పోలీసులతో సమానంగా శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. హోంగార్డుల ఆరోగ్య, ఉద్యోగ భద్రత విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. విధుల నిర్వహణలో హోంగార్డులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

- కొత్తపల్లి నర్సింహ, ఎస్పీ, సూర్యాపేట.

స్వామికీ పునరావాసం

- కొత్తగుండ్లపల్లిలో 25 అడుగుల ఏకశిలా ఆంజనేయుడు
- రూ.20 లక్షల విరాళాలతో ఏర్పాటు



గుండ్లపల్లిలోని ఏకశిలా ఆంజనేయుడు

(ఆంధ్రజ్యోతి-మఠంపల్లి)

సూర్యాపేట జిల్లాలో మారుమూలన ఉండే చిన్న గ్రామం అది. రాష్ట్ర సరిహద్దుల లో ఉన్న ఈ గ్రామం పులిచింతల ప్రాజెక్టు ముంపు పరిధిలోకి వెళ్లింది. అక్కడున్న వారందరికీ ప్రభుత్వం పునరావాసం కల్పించింది. అయినా గ్రామస్థుల్లో ఏదో వెలితి. పూర్వీకుల నుంచి పూర్వగ్రామాన్ని కాపాడిన ఆంజనేయుడు అక్కడ లేడని. అంతే తామున్న చోటే రాష్ట్రానికి తలమానికంగా ఉండే స్వామిని నెలకొల్పాలని తలంచారు. అంతే రూ.20 లక్షలు విరాళాలు సేకరించి 25 అడుగుల ఏకశిలా ఆంజనేయస్వామిని నెలకొల్పారు. ఆ గ్రామమే మఠంపల్లి మండలంలోని గుండ్లపల్లి. 1700 జనాభా కలిగిన ఈ గ్రామం పులిచింతల ప్రాజెక్టు నిర్మాణంతో ముంపు పరిధిలోకి వెళ్లడంతో ప్రభుత్వం మరోచోట వారికి పునరావాసం కల్పించింది. అయితే పూర్వ గ్రామంలో పెద్దరాయిపై ఉత్తరాభిముఖంగా అయిదు అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ఉండేది. 2014లో పునరావాస గ్రామానికి వచ్చాక తరతరాలుగా తమ పల్లెను కాపాడుతున్న అలాంటి ఆంజనేయస్వామి విగ్రహం లేదని గ్రామస్థులు మదనపడ్డారు. దీంతో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కొత్త గ్రామంలో నిర్మించాలని తలపెట్టారు. దాతల ద్వారా విరాళాలు సేకరించి రూ.20 లక్షలతో ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన శిల్పులతో 25 అడుగుల ఏకశిలా ఆంజనేయస్వామిని తయారు చేయించారు. ఇందుకోసం వరంగల్‌ క్వారీలో లభించే నల్ల గ్రానైట్‌ రాయిని విగ్రహం కోసం తెప్పించారు. ఉత్తరాభిముఖంగా ఉండి అభయమిస్తున్నట్లుగా ఉండే ఆంజనేయస్వామి విగ్రహాన్ని 2025 ఏప్రిల్‌లో ప్రతిష్ఠించారు. మూడు అడుగుల రాతి పీఠంపై 25 అడుగుల ఎత్తు విగ్రహాన్ని నెలకొల్పి తమ భక్తిని చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పొన్నూరులో మినహా ఇంత ఎత్తులో మరో ఏకశిలా విగ్రహం ఉభయ రాష్ట్రాలలో ఎక్కడా లేదని గ్రామస్థులు తెలిపారు.

చెత్తేకదా.. అనుకోవద్దు

● లెక్క కట్టేందుకు మునిసిపాలిటీల చర్యలు ● పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసమే..



డంపింగ్‌ యార్డులో చెత్తకుప్పలు

వ్యర్థాలకు అర్థాలనిచ్చేందుకు మునిసిపల్‌ యంత్రాంగం సిద్ధమవుతోంది. పట్టణాల్లో వెలువడే చెత్త వివరాలను అప్డేట్‌ చేసే పనిలో శానిటేషన్‌ విభాగం నిమగ్నమైంది. పట్టణాల పరిధిలోని ఆవాసాలతో పాటు వ్యాపార సంస్థలు, వాణిజ్య కేంద్రాల నుంచి నిత్యం వెలువడే వ్యర్థాలను గణించి అందుకనుగుణంగా ప్లానింగ్‌, మేనేజ్‌మెంట్‌, ట్రాన్స్‌పోర్ట్‌, ప్రాసెసింగ్‌ , రీసైక్లింగ్‌, కంపోస్టింగ్‌ చేయనున్నారు. అంతేగాక చెత్త నుంచి ఆదాయం పొందే మార్గాలను అన్వేషిస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ టౌన్‌)

చెత్త లెక్కలను పక్కాగా చూపేందుకు పలు కారణాలున్నాయి. అందులో మొదటిది పరిశుభ్రత కాగా, రెండోది పర్యావరణ పరిరక్షణ. ఇవే గాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆర్థికసహాయాలు, గ్రాంట్లు, అవార్డులు, రివార్డులు పొందడం. వ్యర్థాలను సక్రమ పద్ధతిలో నిర్వహిస్తే స్వచ్ఛ సర్వేక్షణ్‌ ర్యాంకులు పొందేందుకు చెత్తలెక్కలు అక్కరకొస్తాయంటున్నారు.

జియో ట్యాగింగ్‌ విధానంతో..

పట్టణాల్లోని వ్యాపార, వాణిజ్య కేంద్రాలను గుర్తించి వాటికి జియోట్యాగింగ్‌ చేస్తారు. ఆయా దుకాణాలు, వ్యాపారసంస్థలకు క్యూఆర్‌ కోడ్‌ కేటాయించి, మ్యాపింగ్‌ చేస్తారు. ఏఏ విభాగం నుంచి ఎంత చెత్త ఉత్పత్తి అవుతుంది అన్నది తెలుసుకుంటారు. ఇక రోజు వారి వెలువడే వ్యర్థాలతో పాటు పండుగ, పబ్బాలు, వారాంతాల్లో వెలువడే వ్యర్థాల తూకాల్లో వ్యత్యాసాన్ని గుర్తిస్తారు.

ఆదాయ ఆలోచన..

పట్టణాల్లో వెలువడే వ్యర్థాలతో ఆదాయం సృష్టించడంపై దృష్టి ప్రభుత్వం సారించింది. ఇప్పటి వరకు బల్దియా, కార్పొరేషన్లలోనే అమలవుతున్న విధానాన్ని ఇకనుంచి పట్టణాల్లోనూ వర్తింపజేసి ఆదాయం రాబట్టుకునే ఆలోచన చేస్తోంది. మొత్తంగా కాకపోయినా తొలుత వ్యాపార కేంద్రాలు, వాణిజ్య సంస్థల నుంచి చెత్త రుసుము వసూలు చేసే దిశగా చర్యలు చేపట్టినట్లు మునిసిపల్‌ రెవెన్యూ విభాగపు అధికారులు తెలిపారు. ఆయా సంస్థల నుంచి వెలువడే వ్యర్థాలను సగటున తీసుకుని చెత్త రుసుం నిర్ణయించి వసూలు చేస్తారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

నల్లగొండ జిల్లాలో 8 మునిసిపాలిటీలు ఉండగా ఆయా పట్టణాల్లోని 171 వార్డులలో 320 టన్నుల వ్యర్థాలు వెలువడుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మునిసిపాలిటీల్లోని 141 వార్డుల్లో 260 టన్నులు వ్యర్థాలు, యాదాద్రిభువనగిరి జిల్లాలోని ఆరు మునిసిపాలిటీల్లోని 104 వార్డుల్లో 210 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని నమోదైంది.

రక్షణ చర్యలు సైతం..

చెత్త తరలింపులో నూతన పద్ధతులు అవలంభించడంతో పాటు వ్యర్థాలను సేకరించే కార్మికుల భద్రత, రక్షణకూ చర్యలు ప్రభుత్వాలు చేపడుతున్నాయి. చెత్త సేకరణ, తరలింపు పురపాలక శాఖ పరిధిలోకి వస్తున్నా స్వచ్ఛ భారత్‌, స్వచ్ఛ సర్వేక్షణ్‌, సఫాయి సురక్ష, నమస్తే తదితర పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోంది. వికసిత భారత్‌-2047 కల సాకారానికి పట్టణాలే మార్గాలుగా ఉన్న నేపథ్యంలో అమృత్‌ పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మునిసిపాలిటీలకు కేంద్రం నిధులు, అవార్డులు అందజేయడంతో పాటు అక్కడ పనిచేస్తున్న కార్మికుల భద్రతకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటోంది. అయితే అందుకు ఆయా పురపాలికలు, కార్పొరేషన్లలో వెలువడే వ్యర్థాలు, ఆయాచోట్లలో పనిచేస్తున్న కార్మికుల గణాంకాలను సేకరిస్తున్నారు.

చెత్త లెక్కలు సేకరిస్తున్నాం



పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత అనే అంశాలు చెత్తతోనే ముడిపడి ఉంటాయి. అందుకే చెత్తలెక్కలు సేకరిస్తున్నాం. పట్టణ ప్రజలు చెత్తే కదా అని నిర్లక్ష్యం చేయవద్దు. చెత్తలో ఎన్నో రకాలుంటాయి. తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలి. పట్టణాన్ని ఆదర్శంగా, చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఖచ్చితంగా అవసరం.

వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌, మిర్యాలగూడ మునిసిపాలిటీ

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే



పారిశుధ్య నిర్వహణలో కొత్త పద్ధతులను అవలంబించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం. పట్టణమంటే ఇళ్లొక్కటే కాదు. వ్యాపార సంస్థలు, ఆసుపత్రులు, ఫంక్షన్‌హాళ్లు, హోటళ్లు, మార్కెట్లు అన్నీ ఉంటాయి. ఆయా వాటి నుంచి ఎంతమొత్తంలో చెత్త వెలువడుతుందనే(వర్గీకరణ) వివరాలు సేకరించి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నమోదు చేస్తున్నాం. సేకరణలో కొత్త పంథా ఉన్నా, పన్ను విధింపులలో ప్రస్తుతానికి ఏమార్పులు లేవు.

గణవేణి శ్రీనివాస్‌, మునిసిపల్‌ కమిషనర్‌, మిర్యాలగూడ.

కిలోన్నర గంజాయి పట్టివేత, నలుగురి అరెస్ట్‌

పెద్దవూర, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి):గంజాయి కొనుగోలు చేస్తుండగా నలుగురిని అరెస్ట్‌ చేసినట్లు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖరరాజు తెలిపారు. శుక్రవారం పెద్దవూర పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. తిరుమలగిరి(సాగర్‌) మండలకేంద్రానికి చెందిన విజయేందర్‌రెడ్డి, శ్రీరాంపల్లి గ్రామానికి చెందిన బరిగల మహేష్‌ స్నేహితులు. గంజాయికి అలవాటు పడిన వీరికి ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రం మాచర్లకు చెందిన షేక్‌ గాలిబ్‌, మంజుల శ్రీనులు విక్రయించేవారు. గురువారం వారి వద్దకు వెళ్లగా సరుకు లేదని చెప్పారు. శుక్రవారం తెచ్చిఇస్తామనడంతో 1.5కిలోల గంజాయికి రూ.33లకు రూ.31వేలు ఇచ్చివచ్చారు. చెప్పిన మేరకు గంజాయితో శుక్రవారం మధ్యాహ్నం సమ్మక్క సారక్క ఎక్స్‌ రోడ్డు వద్ద గాలిబ్‌, శ్రీనులు రాగా విజయేందర్‌రెడ్డి, మహేష్‌లకు డబ్బులు ఇస్తుండగా పెద్దవూర పోలీసులు వారిని పట్టుకుని అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన గంజాయితో పాటు ద్విచక్రవాహనం, మూడు సెల్‌ఫోన్లు, రూ.2వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐ శ్రీనునాయక్‌, ఎస్‌ఐ ప్రసాద్‌ ఉన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖరరాజు

రోడ్డు ప్రమాదంలో యువకుడి తీవ్రగాయాలు

మోత్కూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఎన్‌జీ.కొత్తపల్లి గ్రామానికి చెందిన యువకుడు కడారి సైదులు శుక్రవారం రాత్రి బైక్‌పై వెళుతూ మోత్కూరు మండలం పొడిచేడు శివారులో ట్రాక్టర్‌ను ఢీకొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించగా చికిత్స అందిస్తున్నారు.

ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన కారు



మోత్కూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో శుక్రవారం రాత్రి ట్రాక్టర్‌ను కారు ఢీకొట్టింది. అనాజిపురం-దత్తప్పగూడెం గ్రామాల మధ్య ట్రాక్టర్‌ను కారు వెనుక నుంచి ఢీకొట్టడంతో దెబ్బతిన్నదని గ్రామస్థులు తెలిపారు. కారులోని ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి, విప్‌ అయిలయ్య

● రైజింగ్‌ గ్లోబల్‌ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం

యాదగిరిగుట్ట రూరల్‌, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని ఫ్యూచర్‌ సిటీలో ఈ నెల 8, 9తేదీల్లో నిర్వహించే రైజింగ్‌ గ్లోబల్‌ సమ్మిట్‌-2025కు రావాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడును మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్‌ అయిలయ్య ఆహ్వానించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున శుక్రవారం విజయవాడలో సీఎం చంద్రబాబునాయుడును కలిసి అధికారికంగా ఆహ్వానించారు. దావోస్‌ ఆర్థిక ఫోరం నమూనాలో నిర్వహిస్తున్న గ్లోబల్‌ సమ్మిట్‌కు ప్రపంచ, జాతీయస్థాయి పరిశ్రమ నేతలు, వ్యాపార సంస్థలు, ఆర్థిక నిపుణులు, విధాన రూపకర్తలు పాల్గొననున్నారని చంద్రబాబునాయుడుకు వివరించారు. అదేవిధంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోవాలని సీఎం చంద్రబాబునాయుడును విప్‌ బీర్ల అయిలయ్య కోరగా తప్పకుండ జనవరిలో స్వామి వారిని దర్శించుకుంటానన్నారు.



ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌ బీర్ల అయిలయ్య

మొక్కు తీర్చుకునేందుకు వెళ్తూ మృతి

- కొత్త ట్రాక్టర్‌ను పూజకు తిరుమలగిరికి తీసుకెళ్తుండగా ఘటన
- కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలంలో కోదాడ మండల వాసి మృతి



కారు ఢీకొని పల్టీకొట్టిన ట్రాక్టర్‌, మృతి చెందిన వినయ్‌(ఫైల్‌)



జగ్గయ్యపేట రూరల్‌, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రం కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట శివారులో శుక్రవారం జరిగిన ప్రమాదంలో సూర్యాపేట జిల్లా వాసి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడ మండలం కాపుగల్లుకు చెందిన బాలబోయిన గోవర్ధన్‌, రమాదేవి కుమారుడు వినయ్‌(23) వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్‌ను కొనుగోలుచేశారు. వాహనపూజ నిమిత్తం శుక్రవారం తిరుమలగిరి వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్తుండగా కొత్త ట్రాకర్టర్‌ను టీఎస్‌ 31టీ కారు వెనక నుంచి ఢీకొట్టింది. శంషాబాద్‌ విమానాశ్రయం నుంచి బంటుమిల్లి సమీపంలోని సాతులూరు వెళ్తున్న కారువెనుకగా ఢీకొనటంతో ట్రాక్టర్‌ పల్టీకొట్టింది. ఈ ఘటనలో వినయ్‌ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అమెరికా నుంచి వస్తున్న చోడవరపు రాధాకృష్ణ శంషాబాద్‌ విమానాశ్రయం వద్ద టీఎస్‌ 31 టి 3894 క్యాబ్‌ బుక్‌ చేసుకుని అన్న కుమారుడితో కలిసి వస్తుండగా ఈ సంఘటన జరిగింది. ప్రమాదంలో రాధాకృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి. క్యాబ్‌ డ్రైవర్‌ పరారు కాగా వినయ్‌ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న బంధువులు, కుటుంబ సభ్యులు పెద్దఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మొక్కుబడి తీర్చుకునేందుకు బయలుదేరిన కుమారుడు కళ్ల ముందే మృతి చెందటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. వినయ్‌ అయ్యప్పమాల ధరించి శబరిమల వెళ్లాడు. శుక్రవారం గ్రామానికి రావాల్సి ఉండగా ఒక్కరోజు ముందుగా గురువారమే ఇంటికి వచ్చారు. వాహన పూజ చేయించేందుకు ట్రాక్టర్‌ను తీసుకుని బయలుదేరి మృత్యువాత పడినట్లు బంధువులు తెలిపారు.

సినీ ఫక్కీలో గోవుల అక్రమ రవాణా

కనిపించకుండా మినీ ట్రాన్స్‌పోర్ట్‌ వాహనంపై కూరగాయల బస్తాలు

చౌటుప్పల్‌ రూరల్‌, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సిని ఫక్కీలో గోవులను అక్రమంగా తరలిస్తుండగా యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్‌ మండలం దండుమల్కాపురం వద్ద బజరంగ్‌దళ్‌ కార్యకర్తలు అడ్డుకుని పోలీసులకు అప్పగించారు. బజరంగ్‌దళ్‌ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రం తుని నుంచి హైదరాబాద్‌లోని కబేళాకు మిని ట్రాన్స్‌పోర్ట్‌ వాహనంలో 11 గోవులను తరలిస్తున్నారు. వాహనం ట్రాలీ కింద భాగంలో ఆవులను బంధించారు. పైభాగంలో ప్లేట్లను అమర్చి ఎవరికీ అనుమానం రాకుండా పచ్చిమిర్చి, క్యాబేజీ, తుంటి కూర, ఖాళీ కొబ్బరి బొండా బస్తాలు పేర్చి తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న బజరంగ్‌దళ్‌ కార్యకర్తలు హైదరాబాద్‌-విజయవాడ జాతీయ రహదారిపై అడ్డుకుని పోలీసులకు అప్పగించారు. ఆవులను హైదరాబాద్‌ గోశాలకు తరలించారు. గింజలి నాగు, సురేంద్రబాబులను అరెస్టుచేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఉపేందర్‌రెడ్డి తెలిపారు.



ట్రాన్స్‌పోర్ట్‌ వాహనంపై కూరగాయలు, కింద భాగంలో గోవులు

నిల్వ చేసిన అక్రమ మద్యం పట్టివేత

వలిగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా నిల్వచేసిన మద్యాన్ని శుక్రవారం పట్టుకున్నట్లు యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ ఎస్‌ఐ యుగేందర్‌గౌడ్‌ తెలిపారు. మండలంలోని గోకారం గ్రామంలో కొండే సత్యనారాయణ కిరాణం దుకాణాన్ని పోలీసులు తనిఖీ చేశారు. 12 బీర్లు, 2 ఆఫ్‌బాటిల్‌, 4 క్వార్టర్స్‌, 1000ఎంఎల్‌ బాటిల్‌ 1, ఒకటి ఫుల్‌ బాటిల్‌ మద్యం నిల్వ చేసినట్లు గుర్తించారు. సుమారుగా రూ.5,492 విలువైన 11.02 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. సదరు వ్యాపారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

డ్రంకెన్‌ డ్రైవ్‌ కేసులో జైలు, జరిమానా

సూర్యాపేట క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్‌ డ్రైవ్‌ కేసులో కోర్టు పలువురికి జైలు, జరిమానా విధించినట్లు సూర్యాపేట జిల్లా కేంద్ర ట్రాఫిక్‌ ఎస్‌ఐ సాయిరాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం డ్రంకెన్‌ డ్రైవ్‌ తనిఖీలు నిర్వహించగా మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలను నడుపుతున్న ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వారిని శుక్రవారం సూర్యాపేట ద్వితీయ శ్రేణి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి పీవీ రమణ ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా, మిగిలిన ముగ్గురికి కలిపి రూ.3500 జరిమానా విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తేలిన మృతశిశువు మిస్టరీ

భువనగిరిటౌన్‌, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని పెద్దచెరువు సమీపంలో లభించిన మృతశిశువు మిస్టరీ తేలింది. పట్టణ ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్య శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఆసుపత్రి రికార్డులను పరిశీలించగా వలిగొండ మండలం అరూర్‌ గ్రామానికి చెందిన ఓ గర్భిణీ నవంబరు 27న జిల్లా ఆసుపత్రిలో చేరింది. కానీ అప్పటికే ఆమె గర్భంలో శిశువు మృతి చెందింది. దీంతో ఆమెకు ప్రసవం జరిపి కుటుంబ సభ్యులు వినతి మేరకు మృతశిశువును అప్పగించారు. అనంతరం ఆ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు పెద్దచెరువు సమీపంలోని ఓ వెంచర్‌లో వదిలివెళ్లారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం లభించిన మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని చేపట్టిన దర్యాప్తులో వాస్తవాలు తేలినట్లు తెలిపారు. ముందస్తు లింగనిర్ధారణ పరీక్షలు జరుగలేదని తమ విచారణలో తేలినట్లు ఎస్‌ఐ తెలిపారు.


ఇసుక ట్రాక్టర్‌ పట్టివేత

వలిగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఐ యుగేందర్‌గౌడ్‌ తెలిపారు. వేములకొండ గ్రామ మూసీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం మేరకు దాడి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్‌ బాధ్యుడు శివపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అక్షర క్రమంలోనే గుర్తులు

● అభ్యర్థుల పేరు ఆధారంగా కేటాయింపు

వేములపల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రెండోదశ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ, స్ర్కూట్నీ పూర్తయింది. నేడు నామినేషన్ ఉపసంహరణ పూర్తయిన వెంటనే బరిలో నిలిచిన అభ్యర్థులకు అధికారులు గుర్తులు కేటాయిస్తారు. రాజకీయ పార్టీల గుర్తులు లేకుండా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో అభ్యర్థుల పేర్లలోని తెలుగు అక్షర క్రమంలో గుర్తుల కేటాయింపు ఉంటుందని అధికారులు తెలిపారు. అభ్యర్థులు



నామినేషన్ పత్రంలో వారిపేర్లను ఎలా పేర్కొన్నారో అలాగే తెలుగు అక్షర క్రమాన్ని గుర్తించి పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఏదైనా పరిస్థితుల్లో ఇద్దరు అభ్యర్థులు ఇంటి పేరు, పేరు ఒకేవిధంగా ఉన్నట్లయితే ఎవరైతే నామినేషన్ మొదటగా సమర్పిస్తారో వారికి మొదటి గుర్తును కేటాయించి తర్వాత వారికి రెండో గుర్తును కేటాయిస్తారు. కాగా బ్యాలెట్ పత్రాల్లో నిర్వహించే ఈ ఎన్నికలకు ఇప్పటికే ఎన్నికల కమిషన్ సర్పంచ్ అభ్యర్థికి గులాబీ(పింక్) కలర్ బ్యాలెట్ పత్రాన్ని కేటాయించడంతోపాటు 20 గుర్తులను సైతం ప్రకటించింది. వార్డు సభ్యులకు తెలుపు(వైట్) రంగు బ్యాలెట్ పత్రాన్ని కేటాయించిన ఎన్నికల అధికారులు అభ్యర్థులకు 15 రకాల గుర్తులను కేటాయించారు.

బరిలో ఐదుగురు మాజీలు

కేతేపల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని ఐదు గ్రామాల్లో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఎన్నికల బరిలో నిలిచి మరోసారి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని ఉమ్మడి బండపాలెం గ్రామ సర్పంచ్‌గా 1987లో ఎన్నికైన కల్లు సుదర్శన్‌రెడ్డి దాదాపు 35 ఏళ్ల తర్వాత మరోసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఉమ్మడి బండపాలెం నుంచి విడిపోయి, ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడిన కొండకిందిగూడెం నుంచి ఆయన ప్రస్తుతం సర్పంచ్‌గా ఎన్నికల బరిలో నిలిచారు. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందు 2009లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో భీమారం సర్పంచ్‌గా కాంగ్రెస్ నుంచి ఎన్నికైన బడుగుల కవితానరేందర్ రెండోసారి కాంగ్రెస్ అభ్యర్థిగా సర్పంచ్ పదవికి పోటీలో ఉన్నారు. బీసీ మహిళకు రిజర్వు చేసిన ఈ పంచాయతీలో కవిత బీఆర్ఎస్ అభ్యర్థి చిమట పద్మతో పోటీపడుతున్నారు ఇక తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన స్థానిక సంస్థల తొలి ఎన్నికల్లో కొత్తపేట, కాసనగోడు గ్రామాల నుంచి ఎంపీటీసీలుగా ఎన్నికైన దాసరి సునీత, కందుల మోహన్‌కుమార్ ప్రస్తుతం ఆయా గ్రామాల నుంచి సర్పంచ్ పదవికి బరిలో నిలిచారు. ఎస్సీ మహిళకు కేటాయించిన కొత్తపేటలో సునీత బీఆర్ఎస్ పక్షాన పోటీలో ఉండగా కాసనగోడు నుంచి గతంలో సీపీఎం నుంచి ఎంపీటీసీగా గెలిచి బీఆర్ఎస్, కాంగ్రెస్‌లలో పని చేసిన కందుల మోహన్‌కుమార్ ప్రస్తుతం సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా నిలిచి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులతో తలపడుతున్నారు. మండలంలోని ఇనుపాముల ఎంపీటీసీగా బీఆర్ఎస్ నుంచి 2019లో ఎన్నికైన బొజ్జ సుందర్ ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా ఇనుపాముల సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నారు.

భర్త స్థానంలో భార్య

మండలంలోని చెరుకుపల్లి గ్రామపంచాయతీ జనరల్ మహిళకు కేటాయించారు. దీంతో గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొస్క ప్రసాద్ పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఆయన తన సతీమణి బొస్క శైలజను గ్రామసర్పంచ్ పదవికి పోటీ చేయిస్తున్నారు.

రెండున్నర దశాబ్దాలకు పైగా
ప్రజాసేవకే అంకితం

● మాదారం సర్పంచ్‌గా మూడుసార్లు, జడ్పీటీసీగా ఒకసారి సేవలు



నోముల వెంకన్న యాదవ్, సృజన

శాలిగౌరారం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రెండున్నర దశాబ్దాలకు పైగా భార్యాభర్తలు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై గ్రామానికి, మండలానికి ఎన్నో సేవలందించారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మాదారం(కలాన్) గ్రామానికి చెందిన నోముల వెంకన్న యాదవ్ రెండు సార్లు సర్పంచ్‌గా, ఒక పర్యాయం శాలిగౌరారం జడ్పీటీసీగా, ఆయన భార్య నోముల సృజన మాదారం సర్పంచ్‌గా ఎన్నికై ప్రజల్లో పేరు తెచ్చుకున్నారు. మాదారం గ్రామానికి నోముల వెంకన్న యాదవ్ మొదటి సారిగా 1995 నుంచి 2001 వరకు, రెండోసారి 2001 నుంచి 2006 వరకు సర్పంచ్‌గా సీపీఎం నుంచి ఎన్నికయ్యారు. 2006 నుంచి 2011 వరకు శాలిగౌరారం జడ్పీటీసీగా పని చేసి మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వెంకన్న యాదవ్ భార్య నోముల సృజన మాదారం గ్రామ సర్పంచ్‌గా 2013 నుంచి 2018 వరకు పనిచేశారు. భార్య, భర్తలిద్దరు మాదారం గ్రామాన్ని అభివృద్ధి దిశగా పయనించేందుకు ఎంతో కృషి చేశారు.

పోస్టల్ బ్యాలెట్‌తో..
ఓటు వేయాలా..? వద్దా...?

● సందిగ్ధంలో ప్రభుత్వ ఉద్యోగులు

ఓటు హక్కు ఉన్న ప్రతీ వ్యక్తి తమ ఓటును వినియోగించుకునే ప్రాథమిక హక్కును రాజ్యాంగం కల్పించింది. స్వేచ్ఛగా ఓటేయడానికి వెసులుబాటు ఇచ్చింది. కానీ ఓటు హక్కును వినియోగించుకోవాలా...? వద్దా...? అనే సందిగ్ధంలో పడ్డారు.

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)



ఎందుకంటే ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాల్సి ఉంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలైతే పర్వాలేదు కానీ ఎటొచ్చి స్థానిక ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలంటేనే ప్రభుత్వ ఉద్యోగులు కొంత అంతర్మథనం చెందుతున్నారు. ఎందుకంటే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తే పంచాయతీ పరిధిలో చిన్న చిన్న గ్రామాల్లోని వార్డుస్థాయిల్లో ఆ ఉద్యోగి ఎవరికి ఓటే వేశారనేది నిర్దిష్టంగా గ్రహించగలిగే అవకాశం ఉంది. ఉదాహరణకు 100లోపు ఓటర్లున్న ఓ చిన్న గ్రామపంచాయతీలో అదే గ్రామానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగికి ఏదో ఒక వార్డులో ఓటు ఉందనుకుందాం. సదరు ఉద్యోగి పోస్టల్ బాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటాడు. కానీ పోలింగ్ తర్వాత ఓట్ల కౌంటింగ్ సమయంలో తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించిన తర్వాతే పోలైన ఓట్లను లెక్కిస్తారు. అయితే పోస్టల్ బ్యాలెట్ ద్వారా వార్డు పరిధిలో ఓటు హక్కు వినియోగించుకున్న సదరు ఓటరు ఏ అభ్యర్థికి ఓటు వేశారో తెలుస్తుంది. దీంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటరైన సదరు ఉద్యోగి రహస్యం బట్టబయలయితే రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో పంచాయతీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటును వాడుకోవాలా..? వద్దా...? అనే సందిగ్ధంలో పడ్డారు.

పోలైన ఓట్లతో కలపాలని సూచన

పోస్టల్ బ్యాలెట్ రహస్యం బట్టబయలు కాగా పోలైన ఓట్లతో పాటే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కలిపి అంతే మొత్తం సంఖ్యలో ఓట్లను లెక్కించాలని పేరు చెప్పడానికి నిరాకరించిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల సంఘానికి సూచన చేస్తున్నారు. ఇలా అయితే ఏదైనా చిన్న గ్రామాల్లో ఒకరిద్దరు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులుండే ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను పోలైన ఓట్లతో కలిపి లెక్కిస్తే వారు ఎవరికి వేశారనే విషయం నిర్ధారణకు రాలేరనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. అలా కాకుండా ప్రత్యేకించి వార్డుస్థాయిలో పోస్టల్ బ్యాలెట్‌లను లెక్కిస్తే ఏ ఉద్యోగి ఎవరికి ఓటేశారనే అంచనాకు వచ్చే ప్రమాదముందంటున్నారు. ఈ విషయంలో ఎస్ఈసీ పునరాలోచించాలని కోరుతున్నారు.

జనం మదిలో చెరగని ముద్ర



రాంరెడ్డి పేరుతో ఏర్పాటైన కాలనీ, రాంరెడ్డి విగ్రహం

మఠంపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధే లక్ష్యంగా సేవలందించిన ఓ సర్పంచ్ స్థానికుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటుచేసి కాలనీకి ఆయన పేరు పెట్టుకొని కృతజ్ఞతలు చాటుకున్నారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లికి చెందిన బానాల రాంరెడ్డి 1995 నుంచి 2000 వరకు ఐదేళ్లు చౌటపల్లి గ్రామపంచాయతీకి సర్పంచ్‌గా పనిచేశారు. తన పదవీ కాలమంతా ప్రజాసేవకు పాటు పడ్డారు. గ్రామంలో నెలకొన్న తాగు నీటి ఎద్దడిని తీర్చేందుకు 1996లో పదుల సంఖ్యలో గ్రామంలోని పలు కాలనీల్లో బోర్లు వేయించి చేతి పంపులను ఏర్పాటు చేయించారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి, పశువైద్యశాలకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి నూతన భవనాలను నిర్మించారు. మలుపులతో ఇరుకుగా ఉన్న వీధులను తన హయాంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, నాయకుల సమన్వయంచేసి విస్తరణ చేసి డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరిచారు. 2005లో అనారోగ్యంతో మృతి చెందారు. 2010లో దివంగత నేత రాంరెడ్డి పేరున కాలనీ ఏర్పడినట్లు ఆయన తెలిపారు.

ఇటు నార్కట్‌పల్లి.. అటు ఎం.ఎడవల్లి

● రోడ్డే ఆ ఊళ్లకు సరిహద్దు.. ఊర్లను వేరుచేసిన రోడ్డు ● రెండు వైపులా 1వ వార్డే



నార్కట్‌పల్లి నుంచి అమ్మనబోలుకు వెళ్లే రోడ్డులో కుడి వైపు ఎం.ఎడవల్లి పరిధి కాగా, ఎడమ వైపు నార్కట్‌పల్లి పరిధి

నార్కట్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పేరుకు ఎదురెదురుగా ఉన్న ఇళ్లు. కానీ వారు నివసిస్తున్న ఇళ్లు ఉన్న గ్రామాలు మాత్రం వేర్వేరు. చూడటానికి భౌగోళికంగా ఒకటే ఊరు అనిపించినా ఈ ఎదురెదురు ఇళ్ల మధ్య నుంచి వెళ్లే ఆ రోడ్డే రెండింటినీ విడదీసింది. ఆ రెండు ఊళ్లకూ ఈరోడ్డే సరిహద్దుగా మారింది కూడా. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఈ విచిత్రం చోటుచేసుకుంది. నార్కట్‌పల్లి పట్టణంనుంచి అమ్మనబోలుకు వెళ్లే దారిలో సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో మాధ ఎడవల్లి అనే ఊరు ఉంది. అయితే ఇక్కడ విచిత్రమేమిటంటే నార్కట్‌పల్లి పట్టణం నుంచి కామినేనికి వెళ్లే దారిలో అమ్మనబోలుకు వెళ్లే రోడ్డు ఉంది. ఈ రోడ్డుకు కుడి వైపు ఉన్న ఆవాసాలు ఎం.ఎడవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోకి రాగా ఎడమ వైపు ఉన్న నివాసాలు మాత్రం నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోవి. విచిత్రమేమిటంటే రోడ్డుకు రెండు వైపులా ఈ నివాసాలున్న ప్రాంతాలు రెండు గ్రామ పంచాయతీల పరిధిలో 1వ వార్డుగానే ఉండటం మరో విచిత్రం. నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో 14 వార్డులుండగా 1వ వార్డు ఈ అమ్మనబోలు రోడ్డులో ఉన్న సున్నం బట్టినుంచే ప్రారంభం అవుతుంది. ఇక ఎం.ఎడవల్లి గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం ఎనిమిది వార్డులుండగా, 1వ వార్డు పూర్తిగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో భౌగోళికంగా ఉండే నివాసాల్లోనే ఉంది. ఈ వార్డులో మొత్తం 169 ఓట్లుండగా, దాదాపు 155 ఓట్లు నార్కట్‌పల్లిలో ఉండే నివాసాల్లోనే ఉండటం గమనార్హం.

సర్పంచ్‌గా పోటీలో...

● అతిపెద్ద వయస్కురాలిగా 73 ఏళ్ల బామ్మ
● అతి పిన్న వయస్కురాలిగా 23 ఏళ్ల యువతి



అభ్యర్థులు పార్వతమ్మ, ప్రత్యూష

నార్కట్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో యువతే కాదు.. బామ్మలూ.. బరిలో నిలిచారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని బెండల్‌పహాడ్, తొండ్లాయి గ్రామాలసర్పంచ్ పదవులు ఎస్సీ మహిళకు రిజర్వు అయ్యాయి. అయితే రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఈ రెండు గ్రామాల్లో జరిగిన అభ్యర్థుల ఎంపికలో నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఆయాస్థానాల నుంచి బరిలో నిలిచిన మహిళల్లో ఒకరు అతి పెద్ద వయస్కురాలు కాగా, మరొకరు అతి పిన్న వయస్కురాలుగా ఉన్నారు. బెండల్‌పహాడ్ (బీఆర్ఎస్) అభ్యర్థి వంగాల పార్వతమ్మకు 73 ఏళ్లుండగా, తొండ్లాయి (కాంగ్రెస్) అభ్యర్థి చింత ప్రత్యూషకు 23 ఏళ్లు ఉన్నాయి. పార్వతమ్మ కూలి పనులు చేసుకుంటుండగా చింత ప్రత్యూష బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తిచేశారు. ఈ ఇద్దరూ మండలంలో ఇలా ప్రత్యేకతను చాటుకున్నారు.

నామినేషన్‌కు డిపాజిట్ ఎందుకంటే

● ఆరోవంతు ఓట్లు వస్తేనే దక్కనున్న సొమ్ము

వేములపల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీసహా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఏ ఇతర ఎన్నికలైనా నామినేషన్ వేసే అభ్యర్థి దరఖాస్తుతోపాటు డిపాజిట్ రూపంలో కొంత నగదును చెల్లించాల్సి ఉంటుంది. ఎన్నికల్లో అస్తవ్యస్తంగా అధిక సంఖ్యలో పోటీ చేసేందుకు రాకుండా చిత్తశుద్ధితో ఉన్న నిజమైన అభ్యర్థులే ఉండాలనే ఉద్దేశంతో డిపాజిట్ నిబంధనను ఏర్పాటుచేశారు. సెక్యూరిటీ డిపాజిట్ లేదా నామినేషన్ ఫీజును సాధారణ భాషలో డిపాజిట్ అని పిలుస్తారు. సర్పంచ్ స్థానానికి పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులైతే రూ.1000, జనరల్ అభ్యర్థి అయితే రూ.2వేలు చెల్లించాల్సి ఉంటుంది. వార్డు సభ్యుడి స్థానానికి ఎస్సీ, ఎస్టీ,



బీసీ అభ్యర్థులు రూ.250, జనరల్ అభ్యర్థులు రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఈ డిపాజిట్ దక్కితేనే పోటీ చేసి పరువు నిలబెట్టుకున్నట్లుగా గ్రామాల్లో భావిస్తారు. ఈ కారణంగానే అసలైన అభ్యర్థులే ఎన్నికల్లో పోటీలో నిలబడేందుకు ముందుకు వస్తుంటారు. కాగా ఈ డిపాజిట్ సొమ్మును గ్రామపంచాయతీకి కాకుండా ఎన్నికల సంఘానికి బదిలీ చేస్తారు.

డిపాజిట్ తిరిగి పొందాలంటే...

డిపాజిట్ డబ్బులను సదరు నామినేషన్ తిరస్కరణకు గురైనా, ఉపసంహరించుకున్న సందర్భంలో తిరిగి ఇస్తారు. నామినేషన్ పరిగణలోకి తీసుకొని ఎన్నికలు నిర్వహిస్తే ఆయన పోటీ చేసిన స్థానంలో పోలైన ఓట్లలో చెల్లుబాటు అయ్యే వాటిలో ఆరో వంతు (16.67 శాతం) ఓట్లు అభ్యర్థికి వస్తే ఆ అభ్యర్థికి డిపాజిట్ తిరిగి ఇస్తారు. ఉదాహరణకు ఒక గ్రామంలో చెల్లుబాటు అయ్యే ఓట్లు 600 ఉంటే అభ్యర్థికి ఆరో వంతు అనగా.. 100ఓట్లు రావాల్సి ఉంటుంది. అభ్యర్థి గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా ఆరో వంతు ఓట్లు వస్తే డిపాజిట్ డబ్బులు తిరిగి ఇస్తారు. లేదంటే డిపాజిట్ కోల్పోతారు.

12 ఏళ్ల తర్వాత..

కొయ్యలగూడెంలో గ్రామపంచాయతీ ఎన్నికలు

పన్నెండేళ్ల తర్వాత ఆ పల్లెలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుండటంతో పండుగ వాతావరణం నెలకొంది. ఆ గ్రామ ప్రజలు చివరిగా 2013లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎన్నికలు బహిష్కరించడంతో సమస్యలు పరిష్కారం కావని, ప్రజాస్వామ్యంలో ఓటుతోనే సమస్యలు పరిష్కారమవుతాయని భావించి ఎన్నికలకు సై అంటున్నారు.

(ఆంధ్రజ్యోతి-చౌటుప్పల్ రూరల్)



కొయ్యలగూడెం గ్రామపంచాయతీ వద్ద ఎన్నికల సందడి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామం చేనేత రంగానికి ప్రసిద్ధి. 2013కు ముందు కొయ్యలగూడెం, ఎల్లంబావి గ్రామాలు కలిపి ఒకే గ్రామ పంచాయతీగా ఉండేవి. రాజకీయ కోణంలో 2018లో గ్రామపంచాయతీల పునర్విభజనలో భాగంగా కొయ్యలగూడెంను రెండు గ్రామపంచాయతీలుగా విభజించారు. కొయ్యలగూడెంకు ముఖ్యమైన రహదారి ప్రాంతం ఎల్లంబావి పరిధిలోకి వెళ్లింది. విభజనను వ్యతిరేకిస్తూ కొయ్యలగూడెం గ్రామస్తులు అనేక ఉద్యమాలు నిర్వహించారు. విభజనను నిరసిస్తూ చివరిగా గ్రామపంచాయతీ ఎన్నికలను సైతం బహిష్కరించారు. గ్రామస్తుల నిర్ణయం మేరకు ఏ ఒక్కరూ సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో ఐదేళ్లు పాలకవర్గం లేకుండానే కార్యదర్శి పాలన కొనసాగింది. గత రెండేళ్ల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో ఏడేళ్లుగా గ్రామంలో అధికారుల పాలన సాగింది. ఎన్నికలు బహిష్కరించినా సమస్య పరిష్కారం కాకపోగా గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. పంచాయతీ ఎన్నికలు బహిష్కరించడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదని, ఓటుతోనే సమస్యలు పరిష్కారమవుతామని నిర్ణయించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్గొనాలని భావించారు. సర్పంచ్, వార్డు స్థానాలకు భారీగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. 12 ఏళ్ల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతుండటంతో కొయ్యలగూడెం గ్రామంలో పండుగ సందడి నెలకొంది.

బాండ్ పేపర్లు
పంచుతూ..

● సర్పంచ్‌గా గెలిపించండి.. అక్రమంగా సంపాదిస్తే.. అస్తులు జప్తు చేసుకోండి



చౌటుప్పల్ రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నన్ను సర్పంచ్‌గా గెలిపించండి.. ఇప్పుడున్న అస్తి కంటే ఎక్కువ సంపాదిస్తే ఆ ఆస్తి మొత్తం గ్రామపంచాయతీ జప్తు చేసుకొవచ్చునని ఓ సర్పంచ్ అభ్యర్థి రూ.100 బాండ్‌పేపర్‌పై సంతకం చేసి ప్రజలకు చూపిస్తూ వినూత్నంగా ఓట్లు అడుగుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీజేపీ బలపరిచిన జింకల కృష్ణ ముదిరాజ్ పోటీచేస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన దండుమల్కాపురం బీసీ జనరల్‌కు రిజర్వ్ అయ్యింది. జింకల కృష్ణ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. సర్పంచ్‌గా తనను గెలిపిస్తే తాను కాని, తన కుటుంబసభ్యులు కానీ ఇప్పుడు ఉన్న అస్తులకు మించి అక్రమంగా సంపాదిస్తే జప్తు చేయవచ్చంటున్నారు. అభివృద్ధి పనులు చేయడానికి ప్రజల దగ్గర వచ్చానని, పంచాయతీ సొమ్ము అక్రమంగా ఖర్చు చేయనని, తప్పుడు లెక్కలు చూపించను అంటూ కృష్ణ సంతకం చేసిన రూ. బాండ్ పేపర్ జీరాక్స్ పత్రాలను ప్రజలకు పంచుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

సర్పంచ్ అధికారాలు.. విధులు

కేతేపల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. తొలివిడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఉదయం, సాయంత్రం అనే తేడా లేకుండా పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి అనుచరులు వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పంచాయతీ రాజ్ చట్టం సర్పంచ్‌ల అధికారాలతోపాటు వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలను స్పష్టంగా నిర్వచించింది. విధి నిర్వహణలో సర్పంచ్‌లకు విశేష అధికారాలు కట్టబెట్టింది. అకారణంగా కోర్టులో కేసులు వేసేందుకు వీల్లేకుండా రక్షణ సైతం కల్పించింది. గ్రామాభివృద్ధిలో పంచాయతీ పాత్ర,

సర్పంచ్ అధికారులు, బాధ్యతల వివరాలు



ఇవి చేయాల్సిందే..


● సామూహిక మరుగుదొడ్ల ఏర్పాటు, బావుల మరమ్మతులు, పూడికతీత, జనన, మరణాల నమోదు.
● వ్యాధుల నివారణకు చర్యలు.
● శ్మశానవాటికల నిర్వహణ, అనాథ శవాల దహన సంస్కారాలు.
● పశువుల దొడ్ల ఏర్పాటు, ధర్మశాలలు, అతిథి గృహాల నిర్మాణం, నిర్వహణ.
● రహదారులవెంట మొక్కల పెంపకం, విద్య, ఆరోగ్య, విద్యాభివృద్ధి, వైద్యశాల, ఆటస్థలాల నిర్వహణ.
● పంచాయతీ భవనాల నిర్మాణం, మరమ్మతులు, పంచాయతీ రోడ్లు, కల్వర్టుల నిర్వహణ.
● మురుగుకాల్వల నిర్మాణం, మరమ్మతులు, వీధులు శుభ్రం చేయించడం, వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ.
● గ్రామస్థాయి గ్రంథాలయాల ఏర్పాటు, వ్యవసాయ విధానాల మెరుగుపై ప్రచార కార్యక్రమాలు.
● సహకార వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, జాతరలు నిర్వహణ.
● ప్రకృతి వైపరీత్యాల్లో సాయం, కుల, మత వివక్షలేకుండా జీవనం గడిపేలా గ్రామస్థులను ప్రోత్సహించడం.

సర్పంచ్ అధికారాలు

● ప్రజాప్రయోజనాల దృష్ట్యా గ్రామంలో ఏ పనినైనా వెంటనే చేపట్టే అధికారం సర్పంచులకు ఉంటుంది. పంచాయతీల నిర్వహణ అధికారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.
● పంచాయతీ దస్త్రాల పరిశీలన, తనిఖీ అధికారం, గ్రామపరిధికి సంబంధించిన ఏ సమాచారాన్నైనా తెప్పించుకోవచ్చు.
● ఈవో, పంచాయతీ కార్యదర్శి తదితర సిబ్బంది కార్యకలాపాలపై సర్పంచ్‌దే అజమాయిషీ. ఖాళీ అయిన ఉప సర్పంచ్ ఎన్నికల నిర్వహణ చేసే బాధ్యత కూడా సర్పంచ్‌కే ఉంటుంది.
● పంచాయతీ నిధుల డ్రా, పారిశుధ్య పనుల కేటాయింపు.
● మైనర్ పంచాయతీల్లో రూ.లక్ష, మేజర్ పంచాయతీల్లో రూ.2లక్షల విలువైన పనులకు పాలనాపరమైన అనుమతుల మంజూరు.

తపాలా శాఖలో ఉద్యోగం వదులుకొని

● సర్పంచ్‌గా ప్రజాసేవ కోసం..
● ఎం.ఎడవల్లి సర్పంచ్ అభ్యర్థి కందగట్ల రజని



నార్కట్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తపాలా శాఖలో ఉద్యోగం వదులుకుని ఓ మహిళా ఉద్యోగురాలు సర్పంచ్‌గా పోటీలో నిలిచింది. దాదాపు 32 ఏళ్లపాటు తపాల శాఖలో జీడీఎస్‌గా ఉద్యోగం చేసిన ఆమె ప్రజాసేవ చేయాలనే ఆలోచనతో తన రెండేళ్ల సర్వీసును వలంటీర్‌గా వదులుకుని రాజకీయాల్లోకి వచ్చింది. ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నిక కావాల్సి ఉండగా చివరి నిమిషంలో చోటు చేసుకున్న ట్విస్ట్‌తో ఎన్నికల బరిలో నిలిచింది. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని మాద ఎడవల్లి గ్రామానికి చెందిన కందగట్ల రజనీ యాదవరెడ్డి గ్రామీణ డాక్ సేవక్‌గా ఇదే గ్రామ తపాల బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. రజనీ భర్త యాదవరెడ్డి విశ్రాంత ఉపాధ్యాయుడు. అయితే గ్రామానికి ఒక్కసారైనా సర్పంచ్ కావాలనే ఆకాంక్ష ఆ కుటుంబానికి ఉంది. కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడిగా ఉన్న యాదవరెడ్డి ఉద్యోగ విరమణ తర్వాత రాజకీయాల వైపు ఆసక్తి చూపారు. ఈ క్రమంలోనే 2018లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2025లో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో ఈ గ్రామ పంచాయతీ జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. అయితే అప్పటికే బీపీఎంగా ఉద్యోగం చేస్తున్న రజనీ స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. నామినేషన్ దాఖలు చేశారు. ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికయ్యే చివరి నిమిషంలో ఓ స్వతంత్ర్య అభ్యర్థి నాటకీయ పరిణామాలతో బ్యాలెట్ పోరు తప్పలేదు. తన కుటుంబ సభ్యుల ఆకాంక్ష మేరకే తాను సర్పంచ్ పదవికి పోటీ చేశానన్నారు. ఓ ఉద్యోగిగా ప్రజలకు సేవలందించేందుకు ఓ పరిధి ఉంటుందని, కానీ సర్పంచ్‌గా ప్రజలకు, గ్రామాభివృద్ధికి ఎంతైనా సేవ చేయవచ్చన్నారు.

దేవర'కొండంత' సమస్యలు!

(5వ పేజీ తరువాయి)


మరమ్మతులకు నోచుకోని ఏఎమ్మార్పీ ప్రధానకాల్వ

డిండి ఎత్తిపోతల పథకం ద్వారా ఎదుళ్ల రిజర్వాయర్ నుంచి నీరు అందించేందుకు రూ.1800కోట్లను ప్రభుత్వం కేటాయించింది. దీంతో డిండి ఎత్తిపోతల కాల్వల పనులు సాగుతున్నాయి. ఇప్పటికే డిండి ఎత్తిపోతల పథకంలో శివన్నగూడెం రిజర్వాయర్ నిర్మాణం 75శాతం, గొట్టిముక్కల రిజర్వాయర్ వందశాతం, సింగరాజుపల్లి 95శాతం, చింతపల్లి 40శాతం, కిష్టరాయన్‌పల్లి 80శాతం, ఇర్విన్, గోకారం, ఉల్పర రిజర్వాయర్ల పనులు కొనసాగుతున్నాయి. డిండి ఎత్తిపోతలలో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు చింతపల్లి మండలంలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కేటాయించి పునరావాసం కల్పించారు. పూర్తిస్థాయిలో నిర్వాసితులకు పరిహారం అందించాల్సి ఉంది. కాగా, నక్కలగండి ప్రాజెక్టు 95శాతం పూర్తయింది. ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం అందించారు. పూర్తిస్థాయిలో ముంపు బాధితులకు పునరావాసం కల్పించాల్సి ఉంది. పెండ్లిపాకల ఎత్తుపెంపు, ఓపెన్‌కెనాల్ పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయాల్సి ఉంది.

దేవరకొండ ఖిల్లాకు మోక్షం వచ్చేనా?

సుదీర్ఘ చరిత్ర కలిగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధికార చిహ్నమైన రాజముద్రను అందించిన దేవరకొండ ఖిల్లా శిథిలావస్థలో ఉంది. 700 ఏళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర ఉన్న ఖిల్లాలో రూ.5కోట్లతో పార్కును ఏర్పాటుచేశారు గానీ మరమ్మతులు చేయలేదు. ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానికులు ఏళ్లుగా కోరుతున్నారు. నియోజకవర్గంలోని దేవరచర్ల, వైజాగ్‌కాలనీలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు. నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీలో గత ప్రభుత్వం ఏకో టూరిజం ప్రాజెక్టును మంజూరు చేసింది. కానీ నిధులు కేటాయించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై దృష్టిసారించి నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటయ్యేనా?

దేవరకొండలో రోడ్డు రవాణాశాఖ, మోటర్ వాహనాల తనిఖీ అధికారి ప్రాంతీయ కార్యాలయం లేకపోవడంతో డివిజన్ పరిధిలోని ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. నూతనంగా వాహనాలు తీసుకున్న యజమానులు రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ కోసం 80కి.మీ దూరంలో ఉన్న మిర్యాలగూడ, 60కి.మీ దూరంలో ఉన్న నల్లగొండకు వెళ్లాల్సి వస్తోంది. దేవరకొండ, కొండమల్లేపల్లిలో ట్రాక్టర్, ద్విచక్ర వాహనాల షోరూంలు 20 వరకు ఉన్నాయి. దీంతోపాటు కొండమల్లేపల్లిలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉంది. డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు నూతన వాహనాల రిజిస్ట్రేషన్ కోసం పనులు మానుకొని మిర్యాలగూడ, నల్లగొండకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో దేవరకొండలో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. దేవరకొండలో వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవరకొండ పర్యటనకు వస్తున్నందున నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

(5వ పేజీ తరువాయి)


దేవరకొండలో సీఎం సభ ఏర్పాట్లను ఎస్పీ శరత్‌చంద్రపవార్‌తో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కల్పిస్తున్నట్టు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. సభ స్థలానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏడు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బాలునాయక్

సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం సభా ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6న మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు సీఎం పర్యటన ఉంటుందని తెలిపారు. రూ.20కోట్లతో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేస్తారన్నారు. బహిరంగ సభకు 40వేల మంది హాజరవుతారని వారిని తరలించేందుకు 450 ఆర్టీసీ బస్సులు, 600 వరకు వాహనాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రూ.13కోట్లతో మునిసిలిటీలోని పలు వార్డుల్లో సీసీరోడ్లు, రూ.2.5కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ.50లక్షలతో సీసీ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని అన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో రూ.2కోట్లతో స్టేడియం, ట్రాక్ నిర్మాణం, బీఎస్ఆర్ కాలనీలో రూ.2కోట్లతో పార్కు, మహిళ సంఘాలకు రూ.11.33కోట్ల రుణాల చెక్కులు పంపిణీ చేస్తారని చెప్పారు. అదేవిధంగా ఏర్పాట్లను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

శాలిగౌరారం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవడానికి సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఎన్నికల నియామవళిని, నిబంధనలను తప్పక పాటించాలని తహసీల్దార్ వరప్రసాద్ కోరారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారానికి సంబంధించిన వాహనాలు లౌడ్ స్పీకర్లు, ఊరేగింపులు, సమావేశాలకు కోసం తప్పనిసరిగా ముందుస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు.

పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

మర్రిగూడ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ మొదటి విడతలో పాల్గొనే ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎన్నికల సహాయ అధికారి మున్నయ్య తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల్లో ఫామ్ 14తో పాటు ఓటర్ ఐడీ, ఆధార్ కార్డు, ఎన్నికల ఆర్డర్‌ను జత చేసి నేటి నుంచి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

ఒక గది.. 5 తరగతులు

● ఇద్దరు టీచర్లు, 25 మంది విద్యార్థులు ● శిథిలావస్థలో పాఠశాల భవనం ● బిక్కుబిక్కుమంటున్న చిన్నారులు



జీకే అన్నారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల

నల్లగొండరూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పేదలకు మెరుగైన విద్యనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నా వసతులు, సదుపాయాలు లేక పలు పాఠశాలల్లో అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్లగొండ మండలంలోని గుట్టకింది అన్నారం ప్రాథమిక పాఠశాలలో సమస్యలు తిష్ట వేశాయి. గ్రామంలోని పాఠశాలలో 5 తరగతులకు 25 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఒకే గదిలో ఐదు తరగతులను నిర్వహించడంతో ఎవరికి ఏ పాఠాలు చెబుతున్నారో అర్థం కాని పరిస్థితి. దీంతో నాణ్యమైన విద్య నగుబాటు మారింది. పాఠశాల ఒక తరగతి గదిలో ఉండగా సగభాగం ఇతర సామగ్రి, కొన్ని బెంచీలు వేశారు. మిగిలిన విద్యార్థులు నేలపై కూర్చుంటున్నారు. ఆ భవనం కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు బిక్కుబిక్కుమనుకుంటూ కాలం వెల్లదీస్తున్నారు. పాఠశాలకు అదనపు గదిని నిర్మించాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

కంపుకొడుతోంది...

గ్రామంలోని పాఠశాలలో దుర్వాసన వెలువడుతోంది. ఉన్న ఒక్క గదే అస్తవ్యస్తంగా ఉండగా పాఠశాల పక్కనే ఉన్న గోడ పక్కన గ్రామస్థులు పశువులను కట్టివేస్తున్నారు. అవి అక్కడే మూత్రం, పేడ వేస్తుండటంతో దుర్గంధంతో పాటు దుర్వాసన ఆ పాఠశాల గదిలోకి వస్తుంది. విద్యార్థులు ఆ దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.

అంతేకాక పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో పాటు గదిలో ఉంచి సామగ్రితో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పాఠశాలకు నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు

బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలి

● మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి

రామగిరి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కులను పరిరక్షించేందుకు బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన వార్డుస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశాలకు ఆయన హాజరై మాట్లాడారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు, బాలలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో కమిటీలు కీలకంగా పనిచేస్తాయని అన్నారు. కమిటీలు బడిఈడు పిల్లలను పాఠశాలలకు వెళ్లేలా చూడటం, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా చూడాలని, బాల్యవివాహాలను అరికట్టాలని అన్నారు. వేధింపులు జరిగే ప్రాంతాలు, వేధింపులకు పాల్పడేవారిని స్థానికులు ముందుగానే గుర్తిస్తారని వారు కమిటీల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ముందుగా తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అవసరమైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నా రు. ఈ సమావేశాల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు ఎన్.విద్య, పి.రమణి, జె.అంజలి, ఎన్. మహేష్, సూపర్‌వైజర్లు పార్వతి, లక్ష్మి, హెచ్‌ఎం అంజద్, పలువురు ఉపాధ్యాయులు, వార్డు ఆఫీసర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ పట్టణంలోని 36వ వార్డులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రొటెక్షన్ ఆఫీసర్ విద్య, పాల్గొన్న రవీందర్‌రెడ్డి


బోయవాడలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

విద్యార్థులకు నెల్లి ఫౌండేషన్ ప్రోత్సాహకం అందజేత

నార్కట్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యాభ్యాసంలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు నెల్లి ఫౌండేషన్ ప్రోత్సాహక బహుమతులను అందజేసింది. మండలంలోని అక్కెనపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లోని 9వ తరగతికి చెందిన ఇద్దరు, 10వ తరగతికి చెందిన ఒక విద్యార్థి మంచి మార్కులు సాధించగా నెల్లి ఫౌండేషన్ సంస్థ ఒక్కొక్క విద్యార్థికి రూ.3వేల చొప్పున పంపిన చెక్కులను శుక్రవారం పాఠశాల హెచ్‌ఎం నడింపల్లి వెంకటేశం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అయిటిపాములను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెజవాడ సైదులు

కట్టంగూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే ఎమ్మెల్యే వీరేశం సహకారంతో అయిటిపాములను ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెజవాడ సైదులు అన్నారు. మండలంలోని అయిటిపాముల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. గ్రా మంలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు ముత్యాల లింగయ్య, పాపట్ల వెంకట్‌రెడ్డి, తండు అంజయ్య, యూసఫ్, బొజ్జ శ్రీను, బోగికార్ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ చెవుగోని యాదయ్య, గోపగోని వెంకన్న, బద్దం సూర్యనారాయణ, అనంతుల రమేష్, అనంతుల యాదయ్య, పెద్ది రవి, తండు ఎల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


అయిటిపాములలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

21 పంచాయతీలు ఏకగ్రీవం

నల్లగొండ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నల్లగొండ, చండూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 318 గ్రామపంచాయతీల్లో మొదటి ద శలో ఎన్నికలు నిర్వహించున్నారు. నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల పరిధిలోని ఆయా గ్రామాల్లో అభ్యర్థుల నా మినేషన్ల ఉపసంహరణ బుధవారం సాయంత్రంతో ముగిసింది. మొత్తంగా 21 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా, మిగతా మిగిలిన 297 పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల్లో ఎన్నికల హోరాహోరీగా జరగనున్నాయి.

నామనాయక్‌తండా

వడ్త్య రాజేందర్, నాంపల్లి

నెమళ్లగూడెం

ఏరెడ్ల నారాయణరెడ్డి, నాంపల్లి

బండతిమ్మాపురం

తుమ్మలపల్లి రూప, నాంపల్లి

పకీర్‌పురం

కల్లాల వెంకట్‌రెడ్డి, నాంపల్లి

కంకణాలపల్లి

పాశం సునంద, తిప్పర్తి

మర్రిగూడెం

మారుపాక నాగమణి, తిప్పర్తి

సోమోరిగూడెం

కోన వెంకన్న, తిప్పర్తి

రసూల్‌పురం

గుండెబోయిన వెంకన్న, నల్లగొండ

ఖుదావానిపూర్

మంగదుడ్ల రాణి, నల్లగొండ

కొట్టాల

కలెట్ల లింగయ్య, మర్రిగూడ

కమ్మగూడెం

రమావత్ విజయ, మర్రిగూడ

చొప్పరివారిగూడెం

జాల వెంకన్నయాదవ్, చండూరు

బచ్చన్నగూడెం

ఎడ్ల లిఖిత, కనగల్

తేలకంటిగూడెం

బైరు నాగమణి, కనగల్

శాలిగౌరారం

గుజిలాల్ శేఖర్‌బాబు, శాలిగౌరారం

దాసరిగూడెం

ఉప్పుల వెంకట్‌రెడ్డి, నార్కట్‌పల్లి

శేర్‌బావిగూడెం

బత్తుల అనంతరెడ్డి, నార్కట్‌పల్లి

మల్లాపురం

పెద్ది నాగమణి, నార్కట్‌పల్లి

దుగినెల్లి

మల్లెబోయిన యాదయ్య, కట్టంగూరు

ఉప్పలపహాడ్

ఏర్పుల నాగరాజు, కేతేపల్లి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే వేముల వీరేశం


కాంగ్రెస్‌లో చేరిన మాజీ చైర్మన్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని గెలిపించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు సమష్టిగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు, కార్యకర్తలు దోమ్మాటి శ్రీను, గోపగోని వెంకన్న, బద్దం సూర్యనారాయణ, బొడ్డుపల్లి మహేష్, గోలి నర్సింహ ఉన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, అయిటిపాముల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెజవాడ సైదులు, నాయకులు ముత్యాల లింగయ్య, శ్రీను పాల్గొన్నారు.

రెండు ఏకగ్రీవ జీపీలకు ఉపసర్పంచ్‌ల ఎన్నిక

నార్కట్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలో ఏకగ్రీవమైన రెండు గ్రామ పంచాయతీలకు శుక్రవారం ఉపసర్పంచ్‌లు కూడా ఏకగ్రీవమైనట్లు ఎంపీడీవో కత్తురోజు ఉమేశ్‌చారి తెలిపారు. దాసరిగూడెం సర్పంచ్‌గా ఉప్పుల వెంకట్‌రెడ్డి, పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే శుక్రవారం పాలకవర్గం తొలి సమావేశం నిర్వహించగా ఉపసర్పంచ్‌గా పోలగోని జ్యోతిశ్రీనుబాబును సభ్యులు ఏకగ్రీంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా శేరుబావిగూడెం సర్పంచ్‌గా బత్తుల అనంతరెడ్డి, వార్డుసభ్యులు ఏకగ్రీవం కాగా తొలి సమావేశాన్ని నిర్వహించి ఉపసర్పంచ్ ఎన్నికను చేపట్టగా పబ్బతిరెడ్డి సంతోష్‌రెడ్డిని వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎంపీడీవో వివరించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు

నకిరేకల్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు నర్సింగ్ సోమేశ్వర్, కళమ్మ, శైలజ, శాంతమ్మ, సుశీల, నాగమ్మ, స్రవంతి, పార్వతమ్మ, తండు నాగరాజు, శిగ రాంమూర్తి, కోటేష్, సంపత్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

చిట్యాలరూరల్: చిట్యాల మండలం వేంబావిలో శుక్రవారం అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బొడిగె ప్రసాద్ పార్టీకి రాజీనామా చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మట్లాడుతూ స్థానిక నాయకులు పార్టీ సిద్ధాంతాలు కాకుండా సొంత ఎజెండాను అమలు చేస్తున్నారని ఆరోపించారు. దానికి వ్యతిరేకంగా తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

శాంభవీదేవికి భక్తుల పూజలు

చిట్యాలరూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మార్గశిరమాస శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలం నేరడ గ్రామంలోని శాంభవీదేవీ ఆలయంలో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. అమ్మవారికి గ్రామానికి చెందిన శాంభవి కందగట్ల గణేష్-వాణిలు అభిషేక కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. వేకువజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. పురోహితులు అమ్మవారికి పూజా కార్యక్రమాలను అభిషేకాల అనంతరం పూజలను నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారి దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఆధ్యాత్మికశోభ సంతరించుకుంది.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

నల్లగొండకల్చరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉపాధి నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం నల్లగొండ (బీసీ స్టడీ సర్కిల్)లో డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం, ఐఈఎల్‌టీఎస్‌లో ఉచిత శిక్షణకు ఇచ్చేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరిలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ వరకకు పూర్తి వివరాలతో తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డిగ్రీలో వచ్చిన మార్కులు, రూల్‌ఆఫ్ రిజర్వేషన్ ప్రకారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 08682- 220007 నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు

కట్టంగూరు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంట మార్పిడి చేయడం వల్ల అధిక దిగుబడులు రావడంతో పాటు భూసారాన్ని కాపాడుకోవచ్చని ఫోనం ఫౌండేషన్ సభ్యులు అన్నారు. మండలంలోని గంగదేవిగూడెం గ్రామంలోని కట్టంగూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ వద్ద శుక్రవారం ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఫోనం ఫౌండేషన్ సభ్యులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్బన్ మింట్ సీఈవో వెంకట్, కట్టంగూరు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ సైదమ్మ, ఎఫ్‌పీవో సలహాదారుడు నంద్యాల నర్సింహారెడ్డి, ఐఆర్‌డీఎస్ ప్రతినిధి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	579 (280.1200)	17,972	17,972
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	644.80 (4.41)	755.43	137.58
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	173.882 (44.0354)	2,000	3,400

చికెన్ ధరలు | లైవ్ : రూ.140 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.250



దేవరకొండంత సమస్యలు!

జిల్లాలోనే వెనుకబడిన గిరిజన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గంలో పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పలు సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రానికి రాజముద్రను అందించిన ఖిల్లా.. అభివృద్ధి కోసం ఎదురుచూస్తోంది. ఈ ప్రాంత ప్రజలు ఏళ్లుగా కోరుతున్న ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటుచేయాల్సి ఉంది. ఈ నెల 6న సీఎం రేవంత్‌రెడ్డి దేవరకొండకు రానున్నందున నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని ఈ ప్రాంత ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి,దేవరకొండ)

- సీఎం సారు దృష్టిసారిస్తేనే పరిష్కారం
- పెండింగ్‌లో పలు ప్రాజెక్టులు
- మరమ్మతులకు నోచుకోని ఖిల్లా
- ఆర్టీఏ కార్యాలయం కోసం ఎదురుచూపు

దేవరకొండ నియోజకవర్గంలో 2021లో ప్రారంభమైన ఏఎమ్మార్పీ ప్రాజెక్టు 20 ఏళ్లకుపైగా మరమ్మతులకు నోచుకోలేదు. ప్రధాన కాల్వ 133కిలోమీటర్లమేర కోతకు గురైంది. ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో నీరు వృథా అవుతోంది. జిల్లాలో 2.20లక్షల ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్ జంటనగరాలతోపాటు 516 గ్రామాలకు ఏఎమ్మార్పీ ద్వారా తాగునీరు అందుతోంది. ప్రధాన కాల్వ, హైలెవల్ కాల్వల మరమ్మతులకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి రూ.442కోట్లను మంజూరు చేశారు. ఈ పనులు త్వరగా పూర్తిచేసి నీటి వృథాను అరికట్టాలని రైతులు కోరుతున్నారు. 2005లో శ్రీశైలం సొరంగమార్గానికి అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మొత్తం 44.33కిలోమీటర్లు సొరంగం తవ్వాల్సి ఉండగా, 34.37 కి.మీ ఇరువైపులా పూర్తయింది. మరో 9.559కి.మీ సొరంగం తవ్వాల్సి ఉంది. 2005లో ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,925కోట్లు కాగా, అది ప్రస్తుతం రూ.4,818 కోట్లకు పెరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్‌లు ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి శ్రీశైలం సొరంగమార్గాన్ని పరిశీలించి సాంకేతిక పరిజ్ఞానంతో డ్రిల్లింగ్ పద్ధతిలో తవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయిస్తే 9.555కి.మీ తవ్వకం పూర్తయి జిల్లాకు సాగునీరు అందనుంది...

- మిగతా 8వ పేజీలో...

సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి




దేవరకొండలో సీఎం బహిరంగ సభకు పూర్తయిన ఏర్పాట్లు

దేవరకొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవరకొండలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మునిసిపాలిటీలో ని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, పార్కు, జూనియర్ కళాశాల గ్రౌండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఎంబీ చర్చి రోడ్డులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొననున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రి పాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీవో రమణారెడ్డి పరిశీలించారు. ఇదిలా ఉండగా, సీఎం బందోబస్తుకు ఇద్దరు అదనపు ఎస్పీలు, 10మంది డీ ఎస్పీలు, 36 మంది సీఐలు, 115మంది ఎస్ఐలు, మొత్తం 1,250 మందితో పటిష్ఠ భద్రత...

- మిగతా 8వ పేజీలో...

మూడో విడత నామినేషన్లు పూర్తి

- ఉపసంహరణకు 9వ తేదీ వరకు గడువు
- నేడు తేలనున్న రెండో విడత అభ్యర్థుల లెక్క



నల్లగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మూడో విడతకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. దేవరకొండ డివిజన్‌లోని తొమ్మిది మండలాల్లోని 269 గ్రామపంచాయతీలు, 2,206 వార్డు స్థానాలకు అధికారులు నామినేషన్లు స్వీకరించారు. శనివారం నామినేషన్లను పరిశీలన ఉండనుంది. అదే రోజు చెల్లని నామినేషన్లను అధికారులు ప్రకటిస్తారు. 7న అభ్యంతరాలను స్వీకరించి, 8వ తేదీన అభ్యంతరాలను పరిష్కరిస్తారు. 9వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉండగా, అదే రోజు అభ్యర్థులను ప్రకటించి గుర్తులను కేటాయిస్తారు. 17వ తేదీ న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదేరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి విజేతను ప్రకటించడంతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు.

దేవరకొండ డివిజన్‌లోని చందంపేట మండలంలో 30 గ్రామపంచాయతీలు, 250 వార్డులు, చింతపల్లి మండలంలో 36పంచాయతీలు, 294 వార్డులు, దేవరకొండ మండలంలో 41 పంచాయతీలు, 316 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతోపాటు గుడిపల్లిలో 12 పంచాయతీలు, 104 వార్డులు, డిండి మండలంలో 39 పంచాయతీలు, 326 వార్డులు, గుర్రంపోడు మండలంలో 38 పంచాయతీలు, 314 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా కొండమల్లేపల్లి మండలంలో 27 పంచాయతీలు, 216 వార్డులు, నేరేడుగొమ్ము మండలంలో 21 పంచాయతీలు, 170 వార్డులు, పెద్ద అడిశర్లపల్లిలో 25 పంచాయతీలు, 216 వార్డులకు ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అధికారులు ఏకగ్రీవ పంచాయతీలను ప్రకటించి మిగతా సర్పంచ్ స్థానాలు, వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

నేడు తేలనున్న రెండో విడత అభ్యర్థులు

జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 6వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు ఉంది. దీంతో ఏకగ్రీవ పంచాయతీలు ఎన్ని ఉన్నాయి? ఎంత మంది అభ్యర్థులు బరిలో నిలుస్తారనే లెక్క తేలనుంది. 6న సాయంత్రం అభ్యర్థులను ప్రకటించి అధికారులు గుర్తులను కేటాయించనున్నారు. రెండో విడత పోలింగ్ ఈనెల 14న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించి, మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతను ప్రకటిస్తారు. అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. రెండో విడతలో మిర్యాలగూడ డివిజన్‌లోని 10 మండలాల్లోని 282 గ్రామపంచాయతీలు, 2,418 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

తిప్పర్తిని అభివృద్ధి చేస్తా

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



తిప్పర్తిలో ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తిప్పర్తి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తిప్పర్తి మండలాన్ని అత్యధికంగా అభివృద్ధి చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నగడ్డలగూడెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి భర్త వెంకట్‌రామ్‌రెడ్డి అనారోగ్యంతో ఉండడంతో ఆయన్ను పరామర్శించి, అనంతరం రాజుపేటలో అభ్యర్థిని వాడాల సువర్ణ ప్రసాద్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. రాజుపేటకు విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు రాజుపేట, గంగన్నపాలెం, చిన్నాయిగూడెం గ్రామాలకు డబుల్ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం తిప్పర్తి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మండలానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. తిప్పర్తి ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు రూ.50లక్షలు మంజూరు చేస్తానన్నారు. మండలంలో గతంలో తాను చేసిన అభివృద్ధి తప్ప ఏమీ లేదన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్ధం సుధీర్, రజిత, పాశం నరేష్‌రెడ్డి, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, జాకటి మోష, ప్రశాంత్, కిన్నెర అంజి, వాడాల జానయ్య, బత్తిని మట్టయ్య, ఎండి.బాబర్, దాసరి జానయ్య, తండు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలి

జిల్లా ఎన్నికల పరిశీలకురాలు లక్ష్మి



చింతపల్లిలో అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకురాలు లక్ష్మి

చింతపల్లి,కొండమల్లేపల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి):గ్రామపంచాయతీ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల పరిశీలకురాలు కొర్రా లక్ష్మి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని, కొండమల్లేపల్లి మండలం కేశ్యతండాలోని నామినేషన్ల కేంద్రాలను ఆమె తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వచ్చిన నామినేషన్లను ఎప్పటికప్పుడు స్కాన్‌చేసి రిజిస్టర్‌లో నమోదు చేయాలని, వాటి పూర్తి వివరాలను సకాలంలో డీపీవో కార్యాలయానికి పంపించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.ఆమెవెంట ఎంపీడీవోలు సుజాత,స్వర్ణలత,తహసీల్దార్లుజయలక్ష్మి, నరేందర్, డిప్యూటి తహసీల్దార్ హర్షద్, ఎస్ఐ అజ్మీరా, ఆర్ఐ సునీత ఉన్నారు.

కృత్రిమ మేధస్సుతో పలు విప్లవాలు

అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రకాష్‌సాయి వాసన్

నల్లగొండ రూరల్, డిసెబరు 5 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధస్సుతో రానున్న రోజుల్లో పలు విప్లవాలు వస్తాయని చెన్నైకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రకాష్‌సాయి వాసన్ అన్నారు. శుక్రవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో భౌతికశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) శక్తి, ఆవిష్కరణల భవిష్యత్ తరాల విప్లవాలు అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో, కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) సాంకేతికతలు కేవలం పరిశోధనాంశాలుగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు కొత్త అవకాశాల తలుపులు తెరుస్తున్నాయన్నారు. ఈ అత్యాధునిక సాంకేతికతల పూర్తి సామర్థ్యాన్ని వెలికితీయడం ద్వారా, విద్య, వైద్యం, పరిశ్రమలు, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో అపూర్వమైన, సుస్థిరమైన పురోగతిని సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, సదస్సు కన్వీనర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కోకన్వీనర్ ఎస్పీ వెంకటరమణ, వైస్ ప్రిన్సిపాల్స్ రవికుమార్, అంతటి శ్రీనివాస్, అధ్యాపకులు మునిస్వామి, నాగరాజు, వెంకట్‌రెడ్డి, అనిల్‌కుమార్, కిరణ్, నగేష్, రమ, సంధ్యారాణి, తులసి, పుష్పరాణి, పద్మావతి, శశికళ, గోపి, మధుకర్, కనకయ్య, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



విరాళం అందజేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణకు ప్రాణాలర్పిస్తున్న త్రివిధ దళాలకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈనెల 7న సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ వద్ద త్రివిధ దళాలకు విరాళాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్రివిధ దళాలు దేశాన్ని సంరక్షిస్తున్నందునే మనమంతా ప్రశాంతంగా బతకగలుగుతున్నామన్నారు. అలాంటి సైనికులకు సహకారం అందించడంలో ప్రతీ ఒక్కరు బాసటగా నిలవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి టి.వనజ, ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కే.భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణరాజు, శ్రీనయ్య, రాములు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థికి ఉపకార వేతనం అందేలా చూడాలి

ప్రతీపేద విద్యార్థికి ఉపకార వేతనం అందేలా అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయడంలో ఎంఈవోలు అంకితభావంతో పనిచేయాలని,30శాతంమేర వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. కులం ధ్రువీకరణ పత్రాల జారీలో తహసీల్దార్లు జాప్యం లేకుండా చూ డాలని ఆదేశించారు. బ్యాంక్ అధికారులు విద్యార్థులకు బ్యాంక్‌ఖాతా ప్రారంభించే విషయంలో పూర్తి సహకారం అందించాలన్నారు. స్కాలర్‌షిప్‌లు గ్రీన్‌ఛానల్ ద్వారా అందించేలా చూడాలని ఎల్‌డీఎం శ్రామిక్‌ను ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఈవో భిక్షపతి, గిరిజన సంక్షేమాధికారి చత్రునాయక్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ శశికళపాల్గొన్నారు.

క్రీడలతో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుంది

క్రీడల వ్యక్తిత్వ వికాసంతో పాటు, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయంలో 15వ వార్షికోత్సవ స్పోర్ట్స్ మీట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే సమగ్ర వికాసం సాధ్యమవుతుందన్నారు. ఓటమి, విజయాలను సమానంగా స్వీకరించే సంస్కారాన్ని క్రీడలు నేర్పుతాయన్నారు. కేంద్రీయ విద్యాలయంలో చదువుకోవడం చాలా అదృష్టమని, బాగా చదివి అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలని కోరారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి అక్బర్ అలీ, పీఈటీ ఉత్కర్ష, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

కనగల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కనగల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఎన్నికలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు, నాయకులు ఎన్నికల నియమావళికి లోబడి వ్యవహరించాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. డబ్బు, మద్యం పంపకాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఓటర్లకు మద్యం పంపిణీ చేయడం ఎన్నికల నియమావళికి విరుద్ధమన్నారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లఘించే వారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమావేశంలో చండూర్ సీఐ ఆదిరెడ్డి, ఎస్ఐ రాజీవ్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఈశ్వరచారి మరణానికి ప్రభుత్వానిదే బాధ్యత

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



పార్కులో నిరసన వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

మిర్యాలగూడ టౌన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సాయి ఈశ్వరచారి మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అమరవీరుల పార్కులో ఆయన మాట్లాడుతూ, రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని భరించలేక రాష్ట్ర రాజధానిలో పెట్రోలు పోసుకుని ఆత్మబలిదానం చేసిన ఈశ్వరచారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సాయి ఈశ్వరచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు కవిత, దోనేటి శేఖర్, చిత్రం ఉమ, ఈశ్వర్, రమేష్, ప్రభంజన్, రాంబాబు, నరేష్, లక్ష్మణాచారి, హరీష్, శివ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలు పరిష్కారం కాదు

బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో మాట్లాడుతూ, ఈశ్వరచారి మరణం అత్యంత విచారకరమన్నారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. తిప్పర్తి మండలం ఎల్లమ్మగూడెంలో సర్పంచ్ అభ్యర్థి భర్తపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు పసుల కాశీ యాదవ్, అంబటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

ఎంవీఎన్ జీవితం అందరికీ ఆదర్శనీయం



ఎంవీఎన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పుల్లారావు, తదితరులు

నల్లగొండ రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సాయుధ పోరాట యోధుడు మల్లు వెంకట నరసింహారెడ్డి (ఎంవీఎన్) జీవితం అందరికీ ఆదర్శనీయమని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లారావు అన్నారు. ఎంవీఎన్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని సత్యావతి ఆస్పత్రిలో ఆయన మనుమడు, ఆర్థోపెడిక్ వైద్యుడు మల్లు అరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 94 ఏళ్ల కంది సూర్యనారాయణకు ఉచితంగా మోకాలు చిప్ప మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఎన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైద్యులు పుల్లారావు, రమేష్, అనితరాణి మాట్లాడారు. సమావేశంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పి.నర్సిరెడ్డి సత్యావతి ఆస్పత్రి ఎండీ డాక్టర్ రాంమనోహర్, వైద్యులు చైతన్య, సంపద, జానకి, సత్యనారాయణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారు

- సభను అడ్డుకుంటాం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

దేవరకొండ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): దేవరకొండ నియోజకవర్గంలోని ఎస్ఎల్‌బీసీ, డిండి, పెండ్లిపాకల ప్రాజెక్టులను పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకొని దేవరకొండకు వస్తున్నారని, సభను అడ్డుకుంటామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండలో జరిగిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 3.61లక్షల ఎకరాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకాన్ని ఎప్పుడు పూర్తిచేస్తారని ప్రశ్నించారు. నక్కలగండి భూనిర్వాసితులకు పరిహారం అందజేసి ఆదుకోవాలని, పెండ్లిపాకల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను ప్రారంభించే ఆలోచన ఉందా? లేదా? అని ప్రశ్నించారు. మిషన్‌భగీరథ పైప్‌లైన్‌లు ధ్వంసమై చందంపేట, డిండి మండల ప్రజలకు నెలలతరబడి నీరు అందడం లేదని, సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గుట్టలపై ఉన్న గ్రామాలకు నీరు అందించే లక్ష్యంతో ప్రారంభించిన ఎత్తిపోతల పనులను పూర్తిచేయాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, పట్టణ అధ్యక్షుడు వస్కుల సుధాకర్, నక్క వెంకటేష్ యాదవ్, గుండాల అంజయ్య యాదవ్, వినోద్, రవి, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రవికుమార్

నాగార్జునసాగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు సాగర్ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 6, 7 తేదీల్లో సికింద్రాబాద్ వెస్లీ జూనియర్ కళాశాలలో నిర్వహించే అండర్-19 రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన వారిలో ఇంటర్‌కు చెందిన అనిల్, అకిల్, పదో తరగతికి చెందిన బన్నీ, నరేందర్ ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారిని పీడీ జ్యోతి, అరుణ, పీఈటీ నరసింహ, తదితరులు అభినందించారు.

దేవర'కొండ'ంత సమస్యలు!

(5వ పేజీ తరువాయి)


మరమ్మతులకు నోచుకోని ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ

డిండి ఎత్తిపోతల పథకం ద్వారా ఎదుళ్ల రిజర్వాయర్ నుంచి నీరు అందించేందుకు రూ.1800కోట్లను ప్రభుత్వం కేటాయించింది. దీంతో డిండి ఎత్తిపోతల కాల్వల పనులు సాగుతున్నాయి. ఇప్పటికే డిండి ఎత్తిపోతల పథకంలో శివన్నగూడెం రిజర్వాయర్ నిర్మాణం 75శాతం, గొట్టిముక్కల రిజర్వాయర్ వందశాతం, సింగరాజుపల్లి 95శాతం, చింతపల్లి 40శాతం, కిష్టరాయన్‌పల్లి 80శాతం, ఇర్విన్, గోకారం, ఉల్పర రిజర్వాయర్ల పనులు కొనసాగుతున్నాయి. డిండి ఎత్తిపోతలలో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు చింతపల్లి మండలంలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కేటాయించి పునరావాసం కల్పించారు. పూర్తిస్థాయిలో నిర్వాసితులకు పరిహారం అందించాల్సి ఉంది. కాగా, నక్కలగండి ప్రాజెక్టు 95శాతం పూర్తయింది. ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం అందించారు. పూర్తిస్థాయిలో ముంపు బాధితులకు పునరావాసం కల్పించాల్సి ఉంది. పెండ్లిపాకల ఎత్తుపెంపు, ఓపెన్ కెనాల్ పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయాల్సి ఉంది.

దేవరకొండ ఖిల్లాకు మోక్షం వచ్చేనా?

సుదీర్ఘ చరిత్ర కలిగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అధికార చిహ్నమైన రాజముద్రను అందించిన దేవరకొండ ఖిల్లా శిథిలావస్థలో ఉంది. 700 ఏళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర ఉన్న ఖిల్లాలో రూ.5కోట్లతో పార్కును ఏర్పాటుచేశారు గానీ మరమ్మతులు చేయలేదు. ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానికులు ఏళ్లుగా కోరుతున్నారు. నియోజకవర్గంలోని దేవరచర్ల, వైజాగ్‌కాలనీలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు. నేరేడుగొమ్ము మండలం వైజాగ్‌కాలనీలో గత ప్రభుత్వం ఏకో టూరిజం ప్రాజెక్టును మంజూరు చేసింది. కానీ నిధులు కేటాయించకపోవడంతో పనులు నిలిచిపోయాయి. సీఎం రేవంత్‌రెడ్డి దీనిపై దృష్టిసారించి నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటయ్యేనా?

దేవరకొండలో రోడ్డు రవాణాశాఖ, మోటర్ వాహనాల తనిఖీ అధికారి ప్రాంతీయ కార్యాలయం లేకపోవడంతో డివిజన్ పరిధిలోని ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. నూతనంగా వాహనాలు తీసుకున్న యజమానులు రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ కోసం 80కి.మీ దూరంలో ఉన్న మిర్యాలగూడ, 60కి.మీ దూరంలో ఉన్న నల్లగొండకు వెళ్లాల్సి వస్తోంది. దేవరకొండ, కొండమల్లేపల్లిలో ట్రాక్టర్, ద్విచక్ర వాహనాల షోరూంలు 20 వరకు ఉన్నాయి. దీంతోపాటు కొండమల్లేపల్లిలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉంది. డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు నూతన వాహనాల రిజిస్ట్రేషన్ కోసం పనులు మానుకొని మిర్యాలగూడ, నల్లగొండకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో దేవరకొండలో ఆర్టీఏ కార్యాలయం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. దేవరకొండలో వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేవరకొండ పర్యటనకు వస్తున్నందున నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

(5వ పేజీ తరువాయి)


దేవరకొండలో సీఎం సభా స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, వంశీకృష్ణ

కల్పిస్తున్నట్టు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. సభ స్థలానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏడు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే బాలునాయక్

సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం సభా ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6న మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు సీఎం పర్యటన ఉంటుందని తెలిపారు. రూ.20కోట్లతో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేస్తారన్నారు. బహిరంగ సభకు 40వేల మంది హాజరవుతారని వారిని తరలించేందుకు 450 ఆర్టీసీ బస్సులు, 600 వరకు వాహనాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రూ.13కోట్లతో మునిసిపలిటీలోని పలు వార్డుల్లో సీసీరోడ్లు, రూ.2.5కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ.50 లక్షలతో సీసీ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని అన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో రూ.2కోట్లతో స్టేడియం, ట్రాక్ నిర్మాణం, బీఎన్‌ఆర్ కాలనీలో రూ.2కోట్లతో పార్కు, మహిళ సంఘాలకు రూ.11.33కోట్ల రుణాల చెక్కులు పంపిణీ చేస్తారని చెప్పారు. అదేవిధంగా ఏర్పాట్లను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించారు.


దేవరకొండలో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్


పూర్తయిన హెలీప్యాడ్ స్థలం

భారీ కటౌట్లు తొలగింపు

కొండమల్లేపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : దేవరకొండలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న ఈ నేపథ్యంలో కొండమల్లేపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు భారీ కటౌట్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం సరికాదని కొందరు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సిబ్బందితో వాటిని తొలగించారు. ఎంపీడీవో స్వర్ణలత మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

చివరి రోజు ముమ్మరంగా నామినేషన్లు


దేవరకొండ: శేరిపల్లిలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రమణారెడ్డి

దేవరకొండ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మూడో విడత ఈనెల 17న జరుగనున్న సర్పంచ్ ఎన్నికలకు దేవరకొండ డివిజన్‌లో శుక్రవారం మూడో రోజు నామినేషన్లు అభ్యర్థులు ముమ్మరంగా నామినేషన్లు దాఖలు చేశారు. దేవరకొండ డివిజన్‌లో 9 మండలాల్లో 269 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. 2,206 వార్డులు, 70 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. డివిజన్ పరిధిలో 2,81,321 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

చివరి రోజు శుక్రవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. దేవరకొండ డివిజన్ కొండమల్లేపల్లి మండలం కేశ్యతండా, చింతపల్లి నామినేషన్ కేంద్రాలను ఆర్డీవో రమణారెడ్డి, అధికారులు ఉన్నారు. దేవరకొండ మండ లం శేరిపల్లిలో నామినేషన్ల కేంద్రాన్ని ఆర్డీవో రమణారెడ్డి సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు.

గ్రామాల్లో ఎన్నికల సందడి

చింతపల్లి : మండలంలో మొత్తం 36 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో గ్రామం ఎస్టీ రిజర్వేషన్ రావడంతో ఏకగ్రీవం చేసేందుకు గ్రామస్థులు ప్రణాళిక తయారు చేస్తున్నారు. మూడు రోజులుగా కొనసాగిన నామినేషన్ ప్రక్రియలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు జోరుగా నామినేషన్లు వేశారు. అంతకు ముందు గ్రామాల్లో ఆలయాలకు వెళ్లి అభ్యర్థులు ప్రత్యేక పూజలు చేసి నామినేషన్ దాఖలాలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు తనదైనశైలిలో గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా ఎన్నికల సందడి నెలకొంది.

గెలుపే లక్ష్యంగా ముందుకు

సర్పంచ్ అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా రాత్రి వేళ్లలో ఓటర్లను కలుసుకోని తమ వైపు తిప్పుకోవడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు.వృద్ధులకు దావత్ పేరుతో ఓట్ల కోసం తమ వైపునకు రావడం కోసం ప్రణాళిక తయారు చేసుకోని ముందుకు వెళ్తున్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి : సీఐ



వేములపల్లి గ్రామపంచాయతీ వద్ద గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ పీఎన్‌డీ ప్రసాద్

వేములపల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని సీఐ పీఎన్‌డీ.ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. గత ఎన్నికల సమయంలో కేసులు నమోదు అయిన వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నామని, మళ్లీ అలాంటి సంఘటనలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సమయంలో గొడవలకు దిగి కేసులు నమోదైతే యువతకు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని గుర్తించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

పెద్దఅడిశర్లపల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని గుడిపల్లి ఎస్‌ఐ నర్సింహులు హెచ్చరించారు. శుక్రవారం అంగడిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు, వివిధ పార్టీ నాయకులకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకే పార్టీకి ఒకే టెంట్ ఉంటుందని అందులో ఇద్దరు మాత్రమే ఉండాలని, క్షణికా వేశంలో గొడవలకు దిగి కేసుల పాలుకావద్దని అన్నారు. పోలింగ్ రోజు పార్టీ నాయకులు తమ కండువా ధరించి పోలింగ్ కేంద్రాల వద్దకు రావద్దని అన్నారు.

కన్నుల పండువగా మండల పూజ


అయ్యప్ప స్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు

కొండమల్లేపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సీతారామచంద్ర మౌళీశ్వర అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. తొలి రోజు శుక్రవారం ఆలయంలో గణపతి హోమం, సర్వదేవత హోమం, అయ్యప్ప స్వామి పంచామృతాభిషేకం, సహస్ర అర్చన, కుంకుమార్చన, విశిష్ట పూజలు చేపట్టారు.

భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నవితరణ నిర్వహించారు. రెండోరోజు శనివారం మహా పడిపూజ నిర్వహించనున్నారు. మండల పూజ సందర్భంగా ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో దేవాలయ కమిటీ కోశాధికారి నీలా లక్ష్మయ్య, గురుస్వామి చిట్టిడి ప్రభా కర్‌రెడ్డి, ఎర్రమద గోవర్ధన్‌రెడ్డి, సముద్రాల వెంకటేశ్వర్లు, వర్కాల పాండు, బూడిద శ్రీనివాస్‌యాదవ్, ఊరే నరేష్, పూజారులు పాల గణపతిశర్మ, పాల సదాశివశర్మ, డేరం జయప్రకాశ్‌శర్మ, డేరం దృత్విక్‌శర్మ, అయ్యప్ప మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

వీటీనగర్‌లో వైభవంగా అయ్యప్ప పడి పూజ

చింతపల్లి : మండలంలోని వేంకటేశ్వరనగర్‌కు చెందిన నేనావత్ సందీప్(కన్నెస్వామి) ఇంట్లో శుక్రవారం అయ్యప్ప మహాపడి పూజ చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి పంచమృతాభిషేకంతో పాటు 18 మెట్లపై కొబ్బరికాయలు ప్రత్యేక పూజలు చేశారు .విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదం అందజేశారు.


కుంకుమార్చన చేస్తున్న మహిళలు

పీడీఎస్‌యూ మహాసభలను విజయవంతం చేయాలి



పీడీఎస్‌యూ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇందూరు సాగర్, విద్యార్థులు

మిర్యాలగూడ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రగతిశీ ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జి ఇందూరు సాగర్ అన్నారు. స్థాని క ఈదులగూడలో శుక్రవారం మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పీడీఎస్‌యూ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. 1972లో జార్జిరెడ్డి నాయకత్వంలో ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకున్న పీడీఎస్‌యూ విద్యావ్యవస్థలో మార్పుల కోసం, విద్యార్థుల హక్కుల కోసం, సామాజిక, రాజకీయ అంశాలపై పోరాడుతుందన్నారు. ఈ నెల 23వ తేదీన నల్లగొండ జిల్లా కేం ద్రంలో జిల్లా మహాసభను, వచ్చే ఏడాది జనవరి 5,6,7 తేదీల్లో రాష్ట్ర మహాసభలను వరంగల్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పోలెపవన్, నాయకులు లోకేష్, వెంకటేశ్, హరీష్, సిద్ధూ, కామళ్ల సంజయ్, ప్రవీణ్, వి.రాజు, స్వామి, కిరణ్, ప్రణయ్ పాల్గొన్నారు.

కంపుకొడుతున్నా పట్టదా..?


మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్ల దుస్థితి

మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మూత్రశాలలు, మరుగుదొడ్లు అధ్వానంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మూత్రశాలలు కంపు కొడుతుండగా, మరుగుదొడ్డిలో తలుపులు ఊడిపోయి కనిపిస్తున్నాయి. ఇక అక్కడ వాష్‌బేసిన్ ధ్వంసమై నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. లాభార్జన పైనే దృష్టి సారించిన అధికారులు ప్రయాణికుల అవసరాలు కనిపించడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. అడపాదడపా బ్లీచింగ్ పౌడర్ చల్లించడం తప్ప నిర్వహణ మా టే మరిచినట్లు పలువురు పేర్కొంటున్నారు. శీతాకాలంలో టాయ్‌లెట్ల వినియోగం ఎక్కువగా ఉంటుందని, పరిశుభ్ర వాతావరణం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.
(ఆంధ్రజ్యోతి -మిర్యాలగూడ టౌన్)

ఉమ్మడి రాష్ట్ర స్థాయి పాటల పోటీల్లో ద్వితీయ బహుమతి


మైథిలి

మిర్యాలగూడ టౌన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రాష్ట్ర పాటల పోటీల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన వై. మైథిలి ద్వితీయ బహుమతి సాధించింది. ఘంటసాల జయంతి సందర్భంగా ఏపీలోని పిడుగురాళ్లలో ఉమ్మడి రాష్ట్రస్థాయి పాటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో వందలాది మంది గాయకు లు పాల్గొనగా, పట్టణానికి చెందిన మైథిలి ద్వితీయ బహుమతి సాధించారు. మెడల్‌తో పాటు ప్రశంసాపత్రం అందుకుంది. సుఖఃదుఖాలు చిత్రంలో సుశీల ఆలపించిన 'ఇది మల్లెల వేళయని. ఇది వెన్నెల మా సమనే' పాటకు మధురంగా ఆలపించిన మైథిలిని కళాకారులు, కళాభిమానులు ప్రశంసించారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, సుదర్శన్, సత్యనారాయణ, రాంరంగారావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే వారినే గెలిపించాలి : సీపీఎం

మిర్యాలగూడ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రజల కోసం పనిచేసే వారిని గుర్తించి పంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. మండలంలోని తక్కెళ్లపాడు వార్డు అభ్యర్థి ఇద్దెబోయిన వెంకన్న శుక్రవారం సీపీఎంలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మ ల్లేష్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు చౌగాని సీతారాములు, వెంకన్న, నాగయ్య. శేఖర్, నాగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

పర్మిట్‌రూమ్‌కు అనుమతి ఇవ్వవద్దు


ఫ్లెక్సీలతో ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

దేవరకొండ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మునిసిపాలిటీ పరిధిలోని డిండి రోడ్డులో హానీ వైన్స్ పక్కన ఖాళీ స్థలంలో పర్మిట్‌రూమ్‌ను ఏర్పాటు చేయవద్దని కాలనీవాసులు శుక్రవారం ఫ్లెక్సీలతో ఆందోళన చేపట్టారు. సాయినగర్‌లో ఇళ్ల మధ్యలో మద్యం దుకాణంతోపాటు ఖాళీ స్థలంలో వైన్స్ పర్మిట్ రూమ్ ఏర్పాటు చేయడం వల్ల కాలనీవాసులకు ఇబ్బంది కలు గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన జగతయ్య, యశోద, లిఖిత, విజయ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ అండర్-19 ఖోఖో కెప్టెన్‌గా వైశాలి


నూకల వైశాలి

దామరచర్ల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ అండర్-19 ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖోఖో కెప్టెన్‌గా దామరచర్ల గిరిజన గురుకుల బాలికల పాఠశా ల విద్యార్థిని నూకల వైశాలి ముదిరాజ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవిత శుక్రవారం తెలిపారు. ఇటీవల కనగల్ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన ఖోఖో సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లా కెప్టెన్‌గా ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 6,7,8 తేదీల్లో నిర్వహించనున్న టోర్నమెంట్‌లో వైశాలి పాల్గొననున్నట్లు వివరించారు. వైశాలిని పీడీ పార్వతి, పీఈటీ సరోజ, కోచ్ స్వాతి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నూకల నాగేశ్వర్‌రావు అభినందించారు.

దేవరకొండలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి : ఏబీవీపీ


దేవరకొండ సమావేశంలో మాట్లాడుతున్న యలమల గోపిచంద్

దేవరకొండ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): దేవరకొండలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఏబీవీపీ నల్లగొండ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచంద్ డిమాండ్ చేశారు. దేవరకొండలో శుక్రవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలను పట్టించు కోవడం లేదని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏబీవీపీ నాయకులు పగిళ్ల విక్రమ్, శివ రామరాజు, హేమసుందర్, అంజలి, కావ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే హక్కుల సాధన : సీఐటీయూ

మిర్యాలగూడ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఉద్యమాలతోనే హక్కులను సాధించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం బిల్డింగ్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకే లేబర్ కోడ్‌లను అమలులోకి తెచ్చిందని అన్నారు. కొత్త చట్టాల రద్దుకు కోసం కార్మికులు బలమైన ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం యూనియన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా షేక్ పాషాను ఎన్నుకున్నారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రాంమూర్తి, సిఐటీయు నాయకులు బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, అరుణ, నాయుడు, మంద రాజు, నజీర్, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.